

అనుదినం.. జనస్వరం
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నిజామాబాద్
08 పేజీలు | మంగళవారం 28 నవంబర్ 2023 | www.navatelangana.com

బీజేపీ హయాంలో అట్టడుగు వర్గాలపై దాడులు

- అరికట్టేందుకు 4న చలో ఢిల్లీ
- విజయవంతం చేయాలి : కేవీపీఎస్



8లో...

నాన్‌లోకల్ ఇన్‌చార్జీలతో లోకల్ లీడర్లు నారాజ్

- లోకల్ లీడర్లపై పెత్తనంతో ఇబ్బందులు
- అసహనంతో జోష్ తగ్గిన ప్రధాన పార్టీల ప్రచారం

4లో...



అసలు ఘట్టం మెదలు

- పెద్దఎత్తున ప్రలోభాలు షురూ
- కులసంఘాల నుంచి ఓటర్లకు నగదు..?

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ

నేటి సాయంత్రం 5 గంటల నుంచి ప్రచారం ముగియనుండగా.. ప్రలోభాల ఘట్టం మెదలు కానుంది. అర్బన్‌లో తాయిలాలు అప్పుడే మెదలు అయ్యాయి. ఓటర్లను ప్రసన్నం చేసుకొని, గెలు పొందాలనే లక్ష్యంగా పలువురు అభ్యర్థులు ప్రణాళికలు రచించారు. కులసంఘాలకు గంపగుత్తగా కొంత మొత్తం కేటాయిస్తూ.. సభ్యులకు పంచిపెడుతూ తమకే ఓటు వేయించాలని కోరుతున్నారు. ఇప్పటికే పలు కులసంఘాలకు డబ్బులు అందగా.. వారు వారి కులస్తులకు సైతం ముట్టజెప్పినట్టు సమాచారం.

ఇది వరకే పలు పార్టీలు కుల సంఘాలకు భవన నిర్మాణాలకు, ఆత్మీయ సమ్మేళనలతో చేరువయ్యారు. అయినా ఇంకా ఓటర్ల పైన పూర్తి నమ్మకం రాకపోవడంతో కులంలో ఉన్న నాయకులకు, వారి హెూదాకు తగినట్టుగా డబ్బులు చెల్లిస్తూ, కుల సంఘంలోని సభ్యులకు, వారికో రేటు ప్రకారంగా చెల్లింపులు చేపడుతున్నారు. ఈ విధంగా చెల్లించడానికి గత రెండు రోజులుగా పలు పార్టీలకు చెందిన నాయకులు పంపిణీ కార్యక్రమంలో మునిగిపోతున్నారు.

ఏ ఓటరు మన పార్టీ వారు, మన పార్టీకి చెందినవారు, ఏ ఓటరుకు ఎంత ముట్ట చెపితే మనకు ఓటు వేస్తారు? ఇలా లెక్కలు వేస్తూ పంపిణీకి శ్రీకారం చుట్టారు. నమ్మకమైన వ్యక్తులతో ఆ ఓటర్‌కు నగదు చేరే విధంగా ఏదో ఒక అనువైన స్థలం ఎంచుకొని వెళ్లి ఇచ్చి వస్తున్నట్టు సమాచారం. నేడు, రేపు తాయిలాలు మరింత పెరిగే అవకాశం ఉంది. కట్టడికి ఎన్నికల యంత్రాంగం చర్యలు తీసుకుంటున్నా.. క్షేత్రస్థాయిలో జరగాల్సినవన్నీ జరుగుతూనే ఉన్నట్టు సమాచారం.



సైలెన్స్ పిరియడ్‌లో అప్రమత్తంగా ఉండాలి : కలెక్టర్

ఎన్నికల ప్రచార సమయం నేటి సాయంత్రం 5 గంటలకు ముగుస్తుందని, అనంతరం 48 గంటల పాటు సైలెన్స్ పీరియడ్ పాటించాల్సి ఉంటుందని కలెక్టర్ రాజీవ్‌గాంధీ తెలిపారు. ప్రతి అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలో రిటర్నింగ్ అధికారులు సైలెన్స్ పీరియడ్‌లో పాటించాల్సిన నిబంధనలపై రాజకీయ పార్టీల ప్రతినిధులకు, అభ్యర్థులకు సమాచారం అందించాలని, ఇతర ప్రాంతాల నుంచి ప్రచారానికి వచ్చిన స్థానికేతరులు తిరిగి వెళ్లేలా చూడాలని అధికారులకు సూచించారు. అన్నారు. పోలింగ్ నిర్వహణలో భాగంగా డిస్ట్రిబ్యూషన్, రిసెప్షన్ కేంద్రాలను కట్టుదిట్టంగా ఏర్పాటు చేయాలని, విధులు నిర్వహించే పోలింగ్ సిబ్బందికి అవసరమైన సదుపాయాలు కల్పించాలని సూచించారు.

కుటుంబ, కుంభకోణాల పార్టీలకు ఓటుతో బుద్ధిచెప్పాలి

- బీఆర్ఎస్, కాంగ్రెస్‌పై బీజేపీ జాతీయ అధ్యక్షులు జేపినడ్డా ఫైర్
- అధికారంలోకి రాగానే నిజాం షుగర్ ఫ్యాక్టరీని తెరిపిస్తామని వెల్లడి

నవతెలంగాణ-మద్నూర్/బోధన్



కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు కుటుంబ, కుంభకోణాల పార్టీలు అని, ఓటుతో ఆయా పార్టీలకు బుద్ధిచెప్పాలని బీజేపీ జాతీయ అధ్యక్షులు జేపి నడ్డా పిలుపునిచ్చారు. నరేంద్ర మోడీ నాయకత్వంలో భారతదేశం ఎంతో పురోగతి సాధిస్తున్నట్టు వెల్లడించారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా సోమవారం కామారెడ్డి జిల్లా జుక్కల్, నిజామాబాద్ జిల్లా బోధన్‌లో బీజేపీ ఆధ్వర్యంలో నిర్వహించిన బహిరంగ సభల్లో పాల్గొని ప్రసంగించారు. అటు కాంగ్రెస్ పార్టీ ఇటు బీఆర్ఎస్ పార్టీ కుటుంబ పాలన కొనసాగిస్తున్నాయని, ఇరు పార్టీలు అనేక రకాల అవినీతి అక్రమాలకు పాల్పడుతూ కుంభకోణాలకు పాల్పడ్డాయని ఇలాంటి పార్టీలకు ప్రజలు తగిన బుద్ధి చెప్పాలని అన్నారు.

వార్త మెయిన్ పేజీలో...

ఢిల్లీ నుంచి వస్తున్న మిడతలదండు పని పట్టాలి

- రైతుబంధు ఆపిన కాంగ్రెస్ మనకు అవసరమా..?
- బుల్డోజర్లు కాదు పొలాల్లో ట్రాక్టర్లు, హార్వెస్టర్లు నడవాలి : ఎమ్మెల్సీ కవిత



వార్త మెయిన్ పేజీలో...

'అయ్యా.. బాంచన్' బతుకులు పోవాలి

- కాంగ్రెస్ పార్టీ నాయకులు విజయశాంతి

నవతెలంగాణ-మోర్తాడ్/ఆర్మూర్



మాట్లాడుతున్న విజయశాంతి

రాష్ట్రంలో గత పది సంవత్సరాలుగా బీఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో ప్రజలు అయ్యా బాంచన్ అనే విధంగా బతకాల్సి వచ్చిందని, అలాంటి పార్టీని గద్దె దించే అవకాశం వచ్చిందని కాంగ్రెస్ పార్టీ నాయకులు విజయశాంతి అన్నారు. బీఆర్ఎస్‌ను గద్దె దించి కాంగ్రెస్‌ను గద్దెనెక్కించాలని ఓటర్లకు పిలుపునిచ్చారు. సోమవారం నిజామాబాద్ జిల్లాలోని బాల్కొండ, ఆర్మూర్‌లో ఆ పార్టీ అభ్యర్థులు సునీల్‌కుమార్‌రెడ్డి, వినయ్‌కుమార్‌రెడ్డికి మద్దతుగా కాంగ్రెస్ కార్నర్ సమావేశాలకు హాజరై మాట్లాడారు. వేల కోట్ల రూపాయలను సంపాదించుకుంటూ బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రజలను బిచ్చగాళ్ళగా మార్చిందని, తెలంగాణ సంపదలను పందికొక్కులుగా దోచుకుంటున్నారని అన్నారు. తెలంగాణ కోసం ఉద్యమం చేసిన ప్రజలను మోసం చేస్తూ వారి కుటుంబ ప్రయోజనాల కోసమే కుటుంబంలో నలుగురికి రాజకీయ పదవులు చేపట్టి ఉద్యోగాలు ఉపాధి నిధులు నియామకాలు లేకుండా చేసిందని ధ్వజమెత్తారు.

వార్త మెయిన్ పేజీలో...

పోలింగ్ నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు

- ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలో
- మోడల్ పోలింగ్ కేంద్రాలు
- జిల్లా ఎన్నికల అధికారి రాజీవ్ గాంధీ హనుమంతు

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ



సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్

శాసనసభ ఎన్నికల పోలింగ్ ప్రక్రియను జిల్లాలో పకడ్బందిగా నిర్వహించేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటున్నామని కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి రాజీవ్ గాంధీ హనుమంతు అన్నారు. సోమవారం హైదరాబాద్ నుంచి రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్, ఇతర ముఖ్య ఎన్నికల అధికారులు రాష్ట్ర శాసనసభకు జరగబోయే సాధారణ ఎన్నికల ఏర్పాట్లపై జిల్లా ఎన్నికల అధికారులతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్ లు చిత్రామిశ్రా, పి.యాదిరెడ్డిలతో కలిసి సమీకృత జిల్లా కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి పాల్గొన్నారు.

అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ నిర్వహణ, ఓటరు గుర్తింపు కార్డుల పంపిణీ, ఓటరు సమాచార స్లిప్పుల పంపిణీ, డిస్ట్రిబ్యూషన్ మిగతా 2లో...

సునీల్‌రెడ్డి బాండుపేపర్ ఓ మోసం

- సునీల్‌రెడ్డి బాండుపేపర్‌పై డా.మధుశేఖర్, కోటపాటి ధ్వజం



మాట్లాడుతున్న మధు శేఖర్

నవతెలంగాణ-కమ్మర్‌పల్లి

బాల్కొండ కాంగ్రెస్ అభ్యర్థి ముత్యాల సునీల్‌రెడ్డి ఆ పార్టీ ఆరు గ్యారెంటీలకు తన హామీ అంటూ విడుదల చేసిన బాండు పేపర్ ఓ మోసపూరిత రాజకీయమని రాష్ట్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ కార్పొరేషన్ చైర్మన్ డాక్టర్ మధుశేఖర్, రైతు నాయకుడు, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు కోటపాటి నర్సింహానాయుడు ధ్వజమెత్తారు. సోమవారం వేల్పూర్‌లోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. ప్రజలను బోల్తా కొట్టించే దివాళకోరు రాజకీయాలకు సునీల్‌రెడ్డి పాల్పడుతున్నాడని విమర్శించారు. నాడు పార్లమెంటు ఎన్నికల సందర్భంగా ధర్మపురి అర్వింద్ బాండు పేపర్ రాసిచ్చి నాలుగున్నర సంవత్సరాలుగా రైతులను మోసం చేస్తున్న ఫార్మూలాను నేడు సునీల్ రెడ్డి అనుసరిస్తున్నాడని ధ్వజమెత్తారు. బాండు పేపర్ చీప్ ట్రిక్కను ప్రజలు నమ్మొద్దని విజ్ఞప్తి చేశారు. సమావేశంలో రాష్ట్ర ముస్లిం మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ ఇంతియాజ్, డీసీసీబీ వైస్ చైర్మన్ కుంట రమేశ్‌రెడ్డి, జిల్లా గ్రంథాలయ చైర్మన్ ఎల్ఎంబీ రాజేశ్వర్, వేల్పూర్ ఎంపీపీ బీమ జమున, జడ్పీటీసీ అల్లకొండ భారతి, తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీలో చేరికలు



కాంగ్రెస్‌లో చేరిన వారికి కండువా కప్పుతున్న భూపతిరెడ్డి

నవతెలంగాణ-డిచ్‌పల్లి

కాంగ్రెస్ పార్టీలో రోజు రోజుకు భారీ సంఖ్యలో వివిధ పార్టీలకు చెందిన నాయకులు కార్యకర్తలు, ప్రజా ప్రతినిధులు చేరుతున్నారని నిజామాబాద్ రూరల్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ రేకులపల్లి భూపతిరెడ్డి అన్నారు. ఎల్లారెడ్డిపల్లికి చెందిన బీఆర్ఎస్ సీనియర్ నాయకులు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గుట్ట గంగాధర్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ ఆర్ భూపతిరెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు.

బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు దరిసింగ్ 25000 వేల రూపాయల నగదును ఎన్నికల ఖర్చు నిమిత్తం కాంగ్రెస్ అభ్యర్థి డాక్టర్ భూపతి రెడ్డికి అందజేశారు. ఈ సందర్భంగా భూపతిరెడ్డి మాట్లాడుతూ చేరిన వారందరికీ కాంగ్రెస్ పార్టీలో సముచిత స్థానం కల్పిస్తామని హామీ ఇచ్చారు. అందరు కలిసి కట్టుగా పనిచేసి గెలుపె ధ్యేయంగా కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఐడిసిఎంఎస్ చైర్మన్ మునిపల్లి సాయరెడ్డి, ఇందల్ వాయి మండల పార్టీ అధ్యక్షులు మోత్యూరి నవీన్ గౌడ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు సంతోష్ రెడ్డి, మాజీ ఎంపిటిసి చింతల కిషన్, గంగాధర్, గోపి, తో పాటు తదితరులు ఉన్నారు.

బీఆర్ఎస్ నాయకుల ఇంటింటి ప్రచారం

నవతెలంగాణ-కమ్మర్‌పల్లి

మండల కేంద్రంలో సోమవారం నమూనా ఓటింగ్ యంత్రంతో మాఆర్ఎస్ నాయకులు ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించారు. నమూనా ఓటింగ్ యంత్రంలో బిఆర్ఎస్ పార్టీ కారు గుర్తుకు ఎలా ఓటు వేయాలో ప్రజలకు అవగాహన కల్పించారు. ఇప్పటికే గ్రామంలో బూత్ ల వారిగా బృందాలను ఏర్పాటు చేసుకున్న స్థానిక బిఆర్ఎస్ నాయకులు, బూత్ ఇంచార్జిలా ఆధ్వర్యంలో ఇంటింటికి వెళ్లి ప్రచారాన్ని ప్రచారం నిర్వహిస్తున్నారు.

జక్రాన్‌పల్లి మండలంలో బీఆర్ఎస్ డీలా

- కాంగ్రెస్‌లోకి తరలుతున్న ముఖ్య నాయకులు

నవతెలంగాణ-జక్రాన్‌పల్లి

రూరల్ నియోజకవర్గంలోని జక్రాన్‌పల్లి మండలంలో బీఆర్ఎస్ పార్టీలో సమన్వయం కొరవడి డీలాపడే అవకాశాలు కనిపిస్తున్నాయి. మండలంలో పలు గ్రామాలలో బీఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు పైకి మాత్రమే బీఆర్ఎస్ పార్టీ జై కొడుత నిరుత్సాహంగా ఉన్నట్టు మండలంలో ప్రజలు చర్చించు కుంటున్నారు. నిజామాబాద్ రూరల్ నియోజకవర్గంలో ఎన్నికల ప్రచారం ప్రారంభించిన నాటి నుంచి ఇప్పటివరకు మాజీ సర్పంచులు, ముఖ్య నాయకులు, లక్ష్మాపూర్ సర్పంచ్ కాంగ్రెస్ పార్టీలో చేరడంతో బీఆర్ఎస్ పార్టీపై మండలంలో రోజురోజుకూ బలహీనపడుతుంది. కాంగ్రెస్‌లో చేరికలు పెరగడంతో ఆ పార్టీలో జోష్ నెలకొంది.



కాంగ్రెస్‌లో చేరిన లక్ష్మాపూర్ సర్పంచ్‌కు కండువా కప్పుతున్న భూపతిరెడ్డి

ఇటీవల బోధన్ లో రాహుల్ గాంధీ సమక్షంలో మాజీ మంత్రి మండవ వెంకటేశ్వరరావు కాంగ్రెస్ పార్టీలో చేరడంతో నిజామాబాద్ రూరల్ నియోజక వర్గంలో కాంగ్రెస్ పార్టీకి మరింత బలం పెరిగినట్లు అయింది. మండవ అనుచర వర్గం అంత కాంగ్రెస్‌లో చేరనున్నట్టు విశ్వసనీయ సమాచారం. రైతులకు రుణమాఫీ సక్రమంగా అందక, దళితులకు దళిత బంధు సరైన వారిని ఎంపిక చేయక దళితులు కూడా నిరుత్సాహంగా ఉన్నట్టు సమాచారం. ఇటీవల బీఆర్ఎస్ పార్టీ ప్రచారంలో పుప్పాలపల్లి గ్రామంలో బీఆర్ఎస్ పార్టీ గో బ్యాక్ అంటూ నినాదాలు చేయడంతో పోలీసుల బందోబస్తు మధ్య ప్రచారం నిర్వహిం చాల్సిన పరిస్థితి నెలకొంది. ఇప్పటికైనా బీఆర్ఎస్ పార్టీ మండలంలో అన్ని వర్గాలను కలుపుకొని పోతూ ప్రచారం నిర్వహించినట్లయితే మేలు జరిగే అవకాశం ఉన్నట్టు స్థానికంగా చర్చలు నడుస్తున్నాయి.

పోలింగ్ నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు

-మొదటిపేజీ తరువాయి

రిసెప్షన్ కేంద్రాల ఏర్పాటు, ఈవిఎం యంత్రాల తరలింపు, కౌంటింగ్ ఏర్పాట్లు తదితర అంశాలపై రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్ జిల్లా కలెక్టర్ లకు పలు సూచనలు చేశారు.

వీడియో సమావేశం అనంతరం కలెక్టర్ అధికారులతో మాట్లాడుతూ, ఈ.సీ మార్గదర్శకాల ప్రకారం పోలింగ్ నిర్వహణకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు సూచించారు. ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలో మహిళలు, యువత, దివ్యాంగులను పోలింగ్ లో భాగస్వామ్యం చేసేలా, ఆ సందేశం స్పష్టంగా తెలిసేలా మోడల్ పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేసి సదుపాయాలను సరిచూసుకోవాలని అన్నారు. ఎన్నికల ప్రచార సమయం నవంబర్ 28 సాయంత్రం 5 గంటలకు ముగుస్తుందని, అనంతరం 48 గంటల పాటు సైలెన్స్ పీరియడ్ పాటించాల్సి ఉంటుందని అన్నారు. ప్రతి అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలో రిటర్నింగ్ అధికారులు సైలెన్స్ పీరియడ్‌లో పాటించాల్సిన నిబంధనలపై రాజకీయ పార్టీల ప్రతినిధులకు, అభ్యర్థులకు సమాచారం అందించాలని, ఇతర ప్రాంతాల నుంచి ప్రచారానికి వచ్చిన స్థానికేతరులు తిరిగి వెళ్లేలా చూడాలని అన్నారు. పోలింగ్ నిర్వహణలో భాగంగా డిస్ట్రిబ్యూషన్, రిసెప్షన్ కేంద్రాలను కట్టుదిట్టంగా ఏర్పాటు చేయాలని, విధులు నిర్వహించే పోలింగ్ సిబ్బందికి అవసరమైన సదుపాయాలు కల్పించాలని సూచించారు. పోలింగ్ అనంతరం పోలింగ్ కేంద్రాల నుంచి కౌంటింగ్ కేంద్రం స్ట్రాంగ్ రూమ్ కు ఈ.వి.ఎం. యంత్రాల తరలింపు కోసం అవసరమైన వాహనాలను సిద్ధం చేయాలని, పోలీసు బందోబస్తు మధ్యన వాటిని తరలించాలని, సెక్టోరల్ అధికారులు క్రియాశీలక పాత్ర పోషించాలన్నారు.

పోలింగ్ సిబ్బంది సకాలంలో పోలింగ్ కేంద్రాలకు చేరుకోవాలని, మాక్ పోల్ నిర్వహించాలని, పోలింగ్ సజావుగా జరిగే విధంగా విధులు నిర్వహించాలని, అవాంఛనీయ ఘటనలు జరిగేందుకు ఆస్కారం ఉన్న పోలింగ్ కేంద్రాలపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని అన్నారు. పోలింగ్ కేంద్రాలలో వెబ్ కాస్టింగ్ నిర్వహించాలని, జిల్లాలో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసి పోలింగ్ ప్రక్రియను నిరంతరం పర్యవేక్షించాలని అన్నారు. వీడియో కాన్ఫరెన్స్ లో నగరపాలక సంస్థ కమిషనర్ ఎం.మకరందు, రిటర్నింగ్ అధికారులు, ఎన్నికల విభాగం అధికారులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌లో చేరికలు



కండువా కప్పుతున్న ఎమ్మెల్యే

నవతెలంగాణ-కంఠేశ్వర్

బి.ఆర్.ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి గణేష్ బిగాల సమక్షంలో 39వ డివిజన్ చంద్ర శేఖర్ కాలనీ కి చెందిన 400 యువకులు బి.ఆర్.ఎస్ పార్టీలో చేరారు. బి.ఆర్.ఎస్ పార్టీ లో సంగమే సిద్ధిరామ్ టీజేఎస్ నాయకులు, షేక్ అమీర్ టీజేఎస్ నాయకులు, కావేటి సాయి బాబు టీజేఎస్ నాయకులు,లింగం రియల్ ఎస్టేట్ అసోసియేషన్, రమణ గౌడ్ రియల్ ఎస్టేట్ అసోసియేషన్, హన్మంత్ రావు రియల్ ఎస్టేట్ అసోసియేషన్, తదితరులు పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ నిచెంగు లత కృష్ణ,చాంగు భాయి, షేక్ అహ్మద్,జింక అశోక్,సిర్ప రాజు,విక్రమ్ గౌడ్, సదనంద్, ఫయాజ్ తదితరులు పాల్గొన్నారు.

అబద్ధాలు నమ్మి మోసపోకండి

- రూరల్ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్
- ధర్పల్లి మండలంలో ప్రచారం

నవతెలంగాణ-ధర్పల్లి

కాంగ్రెస్, బీజేపీ నాయకులు చేప్తున్న అబద్దాలను నమ్మి మోసపోవద్దని రూరల్ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్దన్ అన్నారు. ధర్పల్లి మండలంలో సోమవారం ప్రచారంనిర్వహించారు. రూరల్లో అన్ని గ్రామాల కంటే అత్యధికంగా నిధులు అనిధించి అభివృద్ధి చేసినట్టు తెలిపారు. రాష్ట్రంలో గ్రామాల్లో హనామంతుడు లేని గుడి లేదు, బిఆర్ఎస్ సంక్షేమ పథకాలు అందని ఇల్లు లేదని అన్నారు. రానున్న రోజుల్లో బీడీ కార్మికులైన మహిళలకు అందరికి పించిన్లు రానున్నాయని, టేకేదార్ లకు సైతం పించిన్లు అందించమని అన్నారు. మండల కేంద్రానికి ఈమధ్య కాలంలో 100 పడకల ఆసుపత్రి ఇచ్చామని, సెంట్రల్ లైటింగ్ ఇచ్చామని, రానున్న రోజుల్లో నర్సింగ్ కళాశాల ఏర్పాటు తోపాటు మినీ స్టేడియం, రెవెన్యూ డివిజన్ ఏర్పాటు చేస్తామని అన్నారు.

మునిసిప్పాలిటి వస్తే నిధులు అధికంగా వస్తాయి, తాను గెలిచిన మొట్ట మొదటిసారి డబుల్ బెడ్ రూమ్ లు అత్యధికంగా అందిస్తా అని హామీ ఇచ్చారు.

జంపు జిలానీలు ఎటువైపు

- ఇటు నుంచి అటు.. అటు నుంచి ఇటు
- హామీలిస్తూ చేర్చుకుంటున్న వైనం
- అంతుచిక్కని కుల సంఘాలు నాడి

నవతెలంగాణ-కామారెడ్డి

కామారెడ్డి నియోజకవర్గంలో ఇద్దరు ఉద్దండులు పోటీలో ఉండడంతో నువ్వా నేనా అన్నట్టు ఈ ఎన్నికల ప్రచారం కొనసాగుతుంది. దీనిని అదునుగా చేసుకుని స్థానిక నేతలు కొందరు ఆ పార్టీలను నమ్మిస్తూ ఇతర పార్టీలో ఉన్న నాయకులకు లక్షలు ఇచ్చి వారు ఉన్న పార్టీలకు ఆహ్వానిస్తున్నారు. దీంతో జడ్పిటిసికెన్ని లక్షలు, ఎంపిటిసికి ఎన్ని లక్షలు, సర్పంచ్‌కి ఎన్ని లక్షలు, వార్డ్ మెంబర్‌కు ఎన్ని వేలు అనే విధంగా రేట్లు ఖరారు చేసుకుని ఇతర పార్టీలోని వారిని చేర్చుకుంటూ బేరసారాలు కొనసాగిస్తున్నారు. రాజకీయ నాయకులు చేస్తున్న గమ్మత్తును గమనిస్తున్న ప్రజలు మాత్రం వీరిని నమ్మే పరిస్థితిలో లేరు. ప్రజల పైనే వారు సొమ్ము చేసుకుంటున్నట్లు ప్రజలకు అర్థమైపోతుంది. కొందరిని ఆ పార్టీలో చేర్చుకోవడం వల్ల వారు ప్రజల్లోకి వెళ్తే వచ్చే ఓట్లు కూడా రావనేది ప్రజల అభిప్రాయం. ఇక్కడ గమ్మత్తు ఏమిటంటే కాంగ్రెస్‌లో నుంచి బీఆర్ఎస్‌లోకి.. బీఆర్ఎస్‌లో నుంచి కాంగ్రెస్‌లోకి మారుతూ ఎవరు ఎప్పుడు ఏ పార్టీలో ఉంటున్నారో అర్థం కావడం లేదు. ఈ నిలకడలేని నాయకులు ప్రజలకు ఏం సేవ చేస్తారనే అభిప్రాయం ప్రజల్లో వ్యక్తమవుతోంది. ఎన్నికల సమయంలో వారి స్వలాభాల కోసం పార్టీలు మారే నాయకులు ప్రజలకు ఏ విధంగా సేవ చేస్తారని రాజకీయ విశ్లేషకులు అంటున్నారు.

కుల సంఘాల ఓట్లు ఎటు ?

రాజకీయ నాయకుల పరిస్థితి అలా ఉంటే.. కుల సంఘాల పరిస్థితి మరోరకంగా ఉంది. కుల సంఘాలు కుల సంఘాలు భవనాన్ని నిర్మించుకునేందుకు ఓ నాయకుని వద్దకు వెళ్లి ఓ హామీ తీసుకొని మరో నాయకుని వద్దకు వెళ్లి మరో హామీ తీసుకుంటున్నారు. ఇలా వారు ఏ నాయకుడిని కాదనకుండా అందరి దగ్గర నిధులు తీసుకుని సంఘం భవనాలకు వాడుకొని చివరికి వారు ఓటు ఎవరికి వేయాలో అర్థం కాని పరిస్థితి నెలకొంది.



ఆటో ఢీకొని విద్యార్థి మృతి

నవతెలంగాణ-డిచ్‌పల్లి

డిచ్‌పల్లి పోలీస్‌స్టేషన్ పరిధిలోని ఘన్పూర్ గ్రామంలోని మైనారిటీ గురుకుల పాఠశాలలో ఐదవ తరగతి చదువుతున్న విద్యార్థి (12) ఆటో ఢీ కొనడంతో చికిత్స పొందుతూ మృతి చెందినట్లు డిచ్‌పల్లి ఎస్సై మహేష్ తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం.. నిజామాబాద్ నాగారంలోని బాబన్‌సాబ్ పహాడ్ ఏరియాకు చెందిన సయ్యద్ హమీద్ గురుకులంలో చదువుకుంటున్నాడు. ఆదివారం సాయంత్రం అమ్మమ్మ బేగం, చిన్నమ్మ హైమదీ బేగంతో పాఠశాలకు కొద్ది దూరంలో ఉన్న దర్గా వద్దకు వెళ్లి వారు తీసుకొచ్చిన భోజనం చేసి ఆడుకుంటుండగా ఆటో ఢీకొంది. దీంతో సయ్యద్ హమీద్ తీవ్ర గాయాల పాలయ్యారు. వెంటనే హుటాహుటినా చికిత్స నిమిత్తం నిజామాబాద్ జిల్లా కేంద్ర ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ సోమవారం మృతి చెందింది. తల్లి రిజ్వన బేగం ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఆటో డ్రైవర్‌పై కేసు నమోదు చేసి పోస్టుమార్టం నిమిత్తం జిల్లా కేంద్ర ఆసుపత్రి మార్చురీకి తరలించినట్లు ఎస్సై తెలిపారు.

ఆర్మీ సైనికులకు సన్మానం



ఆర్మీ సైనికులను సన్మానిస్తున్న అయ్యప్ప స్వాములు

నవతెలంగాణ-కమ్మర్‌పల్లి

మండల కేంద్రమైన కమ్మర్‌పల్లిలో విధులు నిర్వహిస్తున్న ఆర్మీ సైనికులను స్థానిక అయ్యప్ప స్వాముల బృందం సభ్యులు సన్మానించారు. శాసనసభ ఎన్నికల్లో భాగంగా గత కొద్దిరోజులుగా 63వ నంబర్ జాతీయ రహదారిపై స్థానిక జంబి హనుమాన్ దేవాలయం వద్ద ఏర్పాటు చేసిన అంతర్ జిల్లాల చెక్‌పోస్ట్ వద్ద ఆర్మీ జవాన్లు విధులు నిర్వహిస్తున్నారు. వారిని స్థానిక అయ్యప్ప స్వాముల బృందం సభ్యులు ఆహ్వానించి శాలువాలతో సన్మానించారు. దేశం కోసం ఆర్మీ జవాన్లు అందిస్తున్న సేవలను ఈ సందర్భంగా కొనియాడారు. ఈ కార్యక్రమంలో గురు స్వామి సామ కిషన్ (కపిల్), పలహారం యాదగిరి, అయ్యప్ప స్వాములు సంజీవ్, నరసయ్య, గంగాధర్, తదితరులు పాల్గొన్నారు.

లింగంపేట్‌లో కాంగ్రెస్ పార్టీ బైక్ ర్యాలీ

నవతెలంగాణ-లింగంపేట్

మండల కేంద్రంలో సోమవారం మధ్యాహ్నం కాంగ్రెస్ పార్టీ నాయకులు భారీ బైక్‌ర్యాలీ నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మదన్‌మోహన్‌రావుకు మద్దతుగా కాంగ్రెస్ పార్టీ నాయకులు మండలంలోని ఆయా గ్రామాల్లో ద్విచక్ర వాహనాలతో ర్యాలీ నిర్వహించారు. అనంతరం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నుంచి బస్టాండ్ వరకు ప్రధాన వీధుల గుండా నినాదాలు చేస్తూ ర్యాలీ నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ జిందాబాద్ అంటూ నినాదాలు చేశారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు సంతోష్‌రెడ్డి, నారాగౌడ్, ఎల్లమయ్య మోహిత్‌తో పాటు ఆయా గ్రామాలకు చెందిన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

రాష్ట్రంలో కేసీఆర్, కేంద్రంలో మోడీ..

- ఇద్దరినీ గద్దె దింపడమే మా లక్ష్యం
- ఎన్ఎస్‌యూఐ

నవతెలంగాణ-డిచ్‌పల్లి

రాష్ట్రంలో కెసిఆర్, కేంద్రంలో మోడీ ఇద్దరినీ గద్దె దింపడమే మా లక్ష్యమని ఎన్ఎస్‌యూఐ నాయకులు అన్నారు. సోమవారం తెలంగాణ యూనివర్సిటీలోని న్యూ బాయ్స్ హాస్టల్లో నేషనల్ స్టూడెంట్స్ యూనియన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్ఎస్‌యూఐ అధ్యక్షులు కొమిర శ్రీశైలం మాట్లాడుతూ.. రాష్ట్రంలో గత పదేళ్ల నుంచి బీఆర్ఎస్ ప్రభుత్వం సాగిస్తున్న ప్రజా వ్యతిరేక పాలనను, విద్యార్థులకు నిరుద్యోగులకు చేసిన అన్యాయాలను వివరించారు. ఉద్యమ సమయంలో మాయమాటలు చెప్పి రాష్ట్రంలో ఉన్న విద్యార్థులకు, విద్యార్థి సంఘం నాయకులను ఆనాడు తెలంగాణ ఉద్యమంలో పాల్గొనేలా కేసీఆర్ మాయమాటలు చెప్పి 1200 మంది విద్యార్థుల ఆత్మహత్యలకు కారకుడయ్యాడని తెలిపారు. కల్వకుంట్ల చంద్రశేఖర రావు తెలంగాణ వచ్చిన తర్వాత వాళ్ళ ఆశయాలకు వ్యతిరేకంగా పరిపాలన సాగిస్తూ గత పదేళ్ల నుంచి ఏ ఆకాంక్షలతోనైతే రాష్ట్రాన్ని కాంగ్రెస్ పార్టీ ఇచ్చిందో దానికి విరుద్ధంగా బీఆర్ఎస్ తన పాలనను సాగిస్తుందని విమర్శించారు. ఉద్యమ సమయంలో ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పడితే మన నీళ్లు, నిధులు, నియామకాలు మనకు వస్తాయని ప్రజలను ఉద్యమం వైపు తిప్పుకొని స్వరాష్ట్రం ఏర్పడిన తర్వాత ప్రజలను పక్కనపెట్టి, విద్యార్థులను అణచివేసి, విద్యార్థి నిరుద్యోగులను ఉపాధికి దూరం చేసిన ఘనత ఈ ప్రభుత్వానికి దక్కుతుందన్నారు. సమావేశంలో యూనివర్సిటీ ఎన్ఎస్‌యూఐ నాయకులు రాజేందర్, నవీన్, పరమేష్, శివకుమార్, తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌కు టీఎమ్మార్పీఎస్ సంపూర్ణ మద్దతు

నవతెలంగాణ-బోధన్

బీఆర్ఎస్ పార్టీ బోధన్ ఎమ్మెల్యే అభ్యర్థి షకీల్ ఆమేర్‌కు టీ-ఎమ్మార్పీఎస్ సంపూర్ణ మద్దతు ప్రకటిస్తున్నట్లు జిల్లా నాయకులు బరికుంట శ్రీనివాస్ తెలిపారు. సోమవారం బోధన్ పట్టణంలోని రైస్‌మిల్ భవన్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత సీఎం కేసీఆర్ హయాంలో దళితుల సంక్షేమానికి కృషి చేశారని అన్నారు. కావున తమ సంపూర్ణ మద్దతు ఎమ్మెల్యే షకీల్‌కేనని అన్నారు. సమావేశంలో సీనియర్ నాయకులు డప్పు చంద్రయ్య, జిల్లా నాయకులు ఆకారం యాదయ్య, మల్ల సాయిలు, కోనేపల్లి సాయిలు, నిజాంపూర్ రమేష్, రెంజల్ మండల నాయకులు లస్సింగారి బాలాజీ, మహేందర్, బోధన్ మండల నాయకులు శంకర్, నర్సింలు, ఎడపల్లి మండల నాయకులు గడ్డం శ్రీనివాస్ పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో చేరిన అన్నారం ఎంపీటీసీ దంపతులు

నవతెలంగాణ-రామారెడ్డి



కాంగ్రెస్‌లో చేరుతున్న ఎంపీటీసీ దంపతులు

మండలంలోని అన్నారం ఎంపీటీసీ దంపతులు గడ్డం చంద్రకళ గంగారెడ్డి బీఆర్ఎస్ పార్టీని వీడి సోమవారం కాంగ్రెస్ నాయకులు అరికెల నర్సారెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ కండువా కప్పుకొని పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మార్పు కోసం, తెలంగాణ ఇచ్చిన కాంగ్రెస్, తెలంగాణ అభివృద్ధి కాంగ్రెస్‌తోనే సాధ్యమని భావించి కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నట్లు వారు తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

IN THE COURT OF THE HON'BLE SENIOR CIVIL JUDGE, SANGAREDDY DISTRICT, AT: ZAHEERABAD
O.S.NO. 24 OF 2010

Between:
Sri. K. Srinivas & another. .....*Plaintiffs*
AND
Sri. Goolla Mala Kondaih & others .....*Defendants*

To,
1. Sri. Goolla Mala Kondaiah, s/o. G. Kondaiah,aged: 63 years, Occ: mason
2. smt. Goolla Laxmamma,W/o. Goolla Mala Kondaiah, aged: 53 years, Occ: house wife
3. Sri. Goolla Madhava Rao, s/o. Goolla Mala Kondaiah, Aged: 27 years, Occ: mason
4. Sri. Goolla Madhusudhan Rao, s/o. Goolla Mala Kondaiah Aged:23 years, Occ: mason

All residents of Thatkol Village & post, Bhanswada (m), Nizamabad District

Please take notice that the above suit is restored to original position and coming for cross examination of Pw-1 on 11-12-2023. So please be appear in the above case on 11-12-2023 at 10.30 A.M either in person or through Advocate failing which you will be set exparte.

//BY ORDER OF THE COURT//

Y.JOSEPH
Advocate

Format C-1

Declaration about criminal cases:(As per the judgment dated 25th September, 2018, of Hon'ble Supreme Court in WP (Civil) No. 536 of 2011 (Public Interest Foundation & Drs. Vs. Union of India & Anr.)
Name and address of Candidate: **DANDI LATHA**
H.No. 6-15-401, Sanjeevaiah colo ny, Nizamabad
Name of political party : **BAHUJANA LEFT PARTY (BLP)**
Name of Election : **Legislative Assembly of Telangana State**
Name of Constituency : **017- NIZMABAD URBAN**

I, **DANDI LATHA**, a candidate for the above mentioned election, declare for public information the following details about my criminal antecedents:

(A) Pending Criminal Cases

Sl. No	Name of the Court	Case No. and date	Sections(s) of Acts concerned and brief description of offence(s)
1	Hon'ble Spl. JFCM (Mobile) Court, Nizamabad	CC 1037/18	1) 341IPC
2	Hon'ble Spl.JFCM (Mobile) Court, Nizamabad	CC 1610/2018	2) 406 IPC
3	Hon'ble AJMFC, Nizamabad	CC1685/2019	3) 448,506 r/w 34 IPC
4	Hon'ble AJMFC, Nizamabad	CC 1881/2021	4) 290,323,452,506 IPC
5	Hon'ble II ADJ, Court, Nizamabad	Spl.SC No.100/2020	5) 448, 323,341,506 r/w IPC

(B) Details about cases of conviction for crimina offences

Sl. No	Name of Court & Date(s) of Order(s)	Description of offence(s) & Punishment imposed.	Maximum Punishment Imposed.
1	NIL	NIL	NIL
2	NIL	NIL	NIL
3	NIL	NIL	NIL

In the case to council to states or election to Legislative concil by MLAs, mention the election concerned in place of name of Constituency.

Sd/- DANDI LATHA

ఆరు గ్యారెంటీలను ఖచ్చితంగా అమలు చేస్తాం

- **నింబాచల లక్ష్మీ నర్సింహా సాక్షిగా బాండ్ రాసిచ్చిన.. కాంగ్రెస్ అభ్యర్థి ముత్యాల సునీల్ కుమార్**

నవతెలంగాణ-భీంగల్

కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే 6 గ్యారంటీ పథకాలను నియోజకవర్గంలో ఖచ్చితంగా అమలు చేస్తానని ఎమ్మెల్యే అభ్యర్థి ముత్యాల సునీల్ కుమార్ తెలిపారు. సోమవారం శ్రీ నింబాచల లక్ష్మీ నరసింహ స్వామి దేవస్థానం(లింబాద్రి గుట్ట) వద్ద పూజలు నిర్వహించి బాల్కొండ నియోజకవర్గ ప్రజలకు కాంగ్రెస్ ప్రకటించిన ఆరు గ్యారంటీ లను అమలు చేస్తామని బాండ్ పేపర్‌పై సంతకం చేశారు. ఈ సందర్భంగ ఆయన మాట్లాడుతూ తాను ఎన్నికల్లో గెలిచిన తర్వాత కాంగ్రెస్ పార్టి ప్రకటించిన ఆరు గ్యారంటీలను నియోజకవర్గంలో ఖచ్చితంగా అమలుచేస్తాననీ, నియోజకవర్గ అభివృద్ధి కోసమే పునరంకితం అవుతానని, యదావిధిగా ఎల్లవేళలా ప్రజలకు అందుబాటులో ఉంటాననీ, రాష్ట్ర ప్రయోజనాలే పరమావధిగా పనిచేస్తూ తెలంగాణ ఆత్మగౌరవాన్ని కాపాడుతానని తెలిపారు. నిస్వార్థంగా అవినీతికి ఏమాత్రం తావులేకుండా పారదర్శకంగా పనిచేసి తెలంగాణ రాష్ట్రం, బాల్కొండ నియోజకవర్గ పురోగతికి విశేషంగా కృషి చేస్తానని నింబాచల లక్ష్మీ నరసింహ స్వామి సాక్షిగా ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.


బాండ్ పేపర్ చూపుతున్న ముత్యాల సునీల్‌కుమార్‌రెడ్డి

ఒక్కసారి అవకాశం ఇవ్వండి

నవతెలంగాణ-ఆర్మూర్

ఒకసారి అవకాశం ఇవ్వండి నియోజకవర్గ అభివృద్ధికి నిర్విరామ కృషి చేస్తా అని కాంగ్రెస్ అభ్యర్థి పొద్దుటూరి వినయ్ కుమార్ రెడ్డి అన్నారు. పట్టణంలోనీ రాజారాం నగర్ కాలనీలో సోమవారం నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో మాట్లాడుతూ గత తొమ్మిది సంవత్సరాలలో ఏమి జరిగిందో అందరికీ తెలుసని , ప్రస్తుతం తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ గాలి వీస్తుందని తెలిపారు. తెలంగాణ ప్రజల ఆకాంక్షను నెరవేరుస్తూ కాంగ్రెస్ పార్టీ ప్రత్యేక రాష్ట్రాన్ని ఏర్పాటు చేసిందన్నారు. ప్రభుత్వం ఏర్పడిన రెండు నెలల లోనే హామీలన్నీ అమలు చేస్తామని, కాంగ్రెస్ ప్రజల సంక్షేమం కోసం ఆరు గ్యారంటీ స్కీములు పెట్టిందని, వాటిని కచ్చితంగా అమలు చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న వినయ్‌రెడ్డి

ప్రశాంత్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించండి

- **వేముల నీరజరెడ్డి ప్రచారం**

నవతెలంగాణ-బాల్కొండ

మండల కేంద్రంలో సోమవారం మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి సతీమణి వేముల నీరజ రెడ్డి ఎన్నికల ప్రచార కార్యక్రమంలో పాల్గొన్నారు. మొదట ఆర్మూర్ గల్లీ హనుమాన్ మందిరంలో పూజలు నిర్వహించి ఆర్మూర్ గల్లీ,నడిమి గల్లీ కాలని,పోచమ్మ గల్లీ, కుమ్మరి గల్లీ, అంబేద్కర్ నగర్ కాలనీలో గడప గడపకు తిరుగుతూ బిఆర్ఎస్ పార్టీ మేనిఫెస్టోను, ప్రచార పత్రాలను ప్రతీఇంటికి ప్రతీ గడపకు అందిస్తూ ముఖ్యమంత్రి కేసీఆర్ సారధ్యంలో మంత్రి ప్రశాంత్ రెడ్డి సహకారంతో బాల్కొండలో చేసిన అభివృద్ధి కార్యక్రమాలను రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూ కారు గుర్తుకు ఓటు వేసి ప్రశాంత్ రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలని ఓటర్లను విజ్ఞప్తి చేశారు. ఈ ప్రచార కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు బద్దం ప్రవీణ్ రెడ్డి, సర్పంచ్ భూస సునీత, ఎంపీటీసీ కన్న లింగవ్వ-పోశెట్టి, వార్డు సభ్యురాలు పుప్పాల లావణ్య-విద్యా సాగర్, గ్రామ శాఖ అధ్యక్షుడు సాగర్ యాదవ్, స్థానికులు శోభ, ద్యావతి భూలక్ష్మీ, పిట్ల జ్యోష్న, నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.


ప్రచారం నిర్వహిస్తున్న వేముల సతీమణి

కామారెడ్డిలో బహుజన బిడ్డను గెలిపించండి

- **రోడ్‌షోలో బీఎల్ఎఫ్ ఛైర్మన్ నల్ల సూర్య ప్రకాశ్**

నవతెలంగాణ-కామారెడ్డి

కామారెడ్డిలో అధిపత్య పోరు నడుస్తుందని.. అందులో కార్మిక నాయకుడు, బీద కుటుంబం నుంచి వచ్చిన వ్యక్తి, బీదల కష్టాలు తెలిసిన వ్యక్తి బీఎల్ఎఫ్, బీఎల్పీ పార్టీలు బలపరిచిన వ్యక్తి మీ ముందుకు వచ్చాడని కత్తెర గుర్తుకు ఓటు వేసి బీఎల్ఎఫ్ అభ్యర్థి సిద్ధిరాములును గెలిపించాలని బీఎల్ఎఫ్ రాష్ట్ర చైర్మన్ నల్ల సూర్య ప్రకాష్ అన్నారు. కామారెడ్డి జిల్లా కేంద్రంలో సోమవారం వీక్లీ మార్కెట్ నుండి ప్రారంభమైన బీఎల్ఎఫ్ రోడ్‌షో సిరిసిల్ల రోడ్, స్టేషన్ రోడ్, నిజాంసాగర్ చౌరస్తా మీదుగా, న్యూ బస్టాండ్ వరకు కొనసాగింది. ఈ రోడ్‌షోలో బీఎల్ఎఫ్ నాయకులు మాట్లాడుతూ.. మహారాష్ట్ర సోలాపూర్‌లో కార్మిక నాయకుడు.. ఎమ్మెల్యే పేదలకు, 20,000 ఇండ్లు నిర్మించి ఇచ్చాడని తెలిపారు. మన కామారెడ్డిలో వరుసగా గెలుస్తున్న గంప గోవర్ధన్ 400 ఇండ్లను కూడా నిర్మించి ఇవ్వలేకపోయాడన్నారు. బీడీ కార్మికులు, పేద ప్రజలు కామారెడ్డి నియోజకవర్గం నుంచి పోటీ చేస్తున్న కార్మిక నాయకుడైన సిద్ధిరాములు మీ తోబుట్టువుగా భావించి మీ ఓటును సిద్ధిరాములుకు వేయాలన్నారు. ప్రస్తుతం కామారెడ్డిలో బీఎల్ఎఫ్ అభ్యర్థి గెలిస్తే 33 జిల్లాల తీర్పువుతుందన్నారు. ఎన్నికల్లో బహుజనులు పార్టీలు వేరైనా, జండాలు, టోపీలు వేరైనా అవన్నీ పక్కనపెట్టి బహుజన బిడ్డగా మీ ముందుకు వచ్చిన సిద్ధరాములుకు ఓటు వేయాలన్నారు. గత కొన్ని సంవత్సరాల నుంచి ఆశ, అంగన్‌వాడీ, మున్సిపల్, బీడీ కార్మికులకు, మున్సిపల్, గ్రామ పంచాయతీ, ఐకెపి, బిల్డింగ్, హమాలీ, తదితర అసంఘటితర కార్మికుల పక్షాన పోరాడుతూనే ఉన్నాడని ఆయన పేర్కొన్నారు. ఐదు సంవత్సరాలకు ఒకసారి వచ్చే ఎన్నికల్లో బూర్జువా పార్టీలు ఎమ్మెల్యే ఎన్నికలను వ్యాపారంగా చేసుకుంటూ ఉన్నాయని ఎన్నికల సమయంలో కోట్లకు కోట్లు డబ్బులు, మద్యాన్ని ఏరులై పారించి గెలిచిన తర్వాత పేద ప్రజల రక్తాన్ని తాగుతున్నారన్నారు. ఇప్పటివరకు కార్మికుల ఉద్యమాలు కలెక్టర్, ఆర్డీవో, తాసిల్దార్, కార్యాలయాలు రోడ్లపైనే జరిగాయని, ప్రస్తుతం కార్మిక నాయకుడు ఎమ్మెల్యేగా గెలిచిన అనంతరం మన ఉద్యమాలు అసెంబ్లీలో జరుగుతాయన్నారు. మన కష్టాలు తీర్చేందుకు ప్రతిక్షణం మనకోసమే ఉన్న సిద్ధిరాములును ఓటు వేసి గెలిపిద్దామని అన్నారు. ఇప్పటివరకు దొరల రాజ్యాన్ని చూశారని, ఒకసారి కార్మిక నాయకుల రాజ్యాన్ని చూద్దామన్నారు. ముగ్గురు దొరల మధ్య ఒక బీసీ బిడ్డ, బీడీ కార్మిక కుటుంబం నుంచి వచ్చిన వ్యక్తి, కార్మిక నాయకుడు పోటీ చేస్తున్నాడని అతని గుర్తు కత్తెర గుర్తుకు ఓటు వేయాలన్నారు. కార్యక్రమంలో బీఎల్ఎఫ్, బీఎల్పీ రాష్ట్ర నాయకులు ఎం.ఆంజనేయులు, వడ్ల సాయికృష్ణ, బీఎల్ఎఫ్ అభ్యర్థి సతీమణి సిరిగాద సబిత, అల్లుడు జి.వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.


ప్రచారంలో పాల్గొన్న సిద్ధిరాములు

నాన్‌లోకల్ ఇన్చార్జిలతో లోకల్ లీడర్లు నారాజ్

- **లోకల్ లీడర్లపై పెత్తనంతో ఇబ్బందులు**
- **అసహనంతో జోష్ తగ్గిన ప్రధాన పార్టీల ప్రచారం**

నవతెలంగాణ-భిక్కనూర్



తెలంగాణ రాష్ట్రంలో ఈ నెల 30న అసెంబ్లీ ఎన్నికలు జరుగుతున్న నేపథ్యంలో గడువు దగ్గర పడుతున్న కొద్దీ ప్రధాన పార్టీల జోష్ తగ్గింది. ప్రచారానికి ఒక్కరోజు గడువు ఉన్న అక్కడక్కడ అడపాదడపా ప్రచారమే తప్ప ఎక్కడ కూడా ఓటర్లను ప్రభావితం చేసే ప్రచారం చేపట్టడం లేదు. దీనికి కారణం ప్రధాన పార్టీలకు లోకల్ లీడర్లకు ఇన్చార్జ్‌ల బాధ్యతలు అప్పగించకపోవడమే. నాన్ లోకల్ నాయకులు, ఇతర ప్రాంతాల నుంచి వచ్చి లోకల్ నాయకులు కార్యకర్తలపై ఆజమాయిషీ చెలాయించడంతో నాయకులు అసహనానికి గురవుతున్నారు.

గత అసెంబ్లీ ఎన్నికలలో ఏ ప్రాంతాలకు చెందిన వారిని ఆ ప్రాంతాలకు ఇన్చార్జిల బాధ్యతలు అప్పగించడం, ప్రచారం, సభలు, సమావేశాలు లోకల్ నాయకులే చూసుకోవడం జరిగేది. కార్యకర్తలకు, నాయకులకు ఏది కావాలన్నా, సమావేశాలకు ఓటర్లను తీసుకురావాలన్న లోకల్‌లో ఉండే ప్రధాన పార్టీల నాయకులే చూసుకునేవారు. కానీ ప్రస్తుత అసెంబ్లీ ఎన్నికలలో ఇతర ప్రాంతాల నుండి వచ్చిన నాన్‌లోకల్ ఇన్చార్జీలు లోకల్ నాయకులకు పనులు చెప్పడం, ఆజమాయిషి చెలాయించడం వంటి కారణాల కారణంగా లోకల్ లీడర్లు నిరుత్సాహానికి గురవుతున్నారు.

నాన్‌లోకల్ ఇన్చార్జీలు లోకల్ లీడర్లకు పనులు అప్పగించిన నాయకులు, కార్యకర్తలు ఇబ్బందులకు గురవుతున్నారు. ఎక్కడ ఏం చేయాలో, ఎప్పుడు ఎలా ఏ విధంగా ప్రచారం చేయాలో, ఏ గ్రామంలో ఓటింగ్ సంఖ్య పెరుగుతుందో, ఓటర్లతో ఏ విధంగా మాట్లాడితే ఓట్లు పడతాయో పూర్తి అవగాహన లోకల్ లీడర్లకు, నాయకులకు, కార్యకర్తలకే తెలిసి ఉంటుంది.

కానీ నాన్‌లోకల్ లీడర్లు, ఇన్చార్జిల ప్రచారం కారణంగా ఎక్కడ కూడా ఓట్లు పడే అవకాశం, ఓటర్లను ప్రభావితం చేసే ప్రచారం కనిపిస్తలేదు. ఏది ఏమైనప్పటికీ నాన్ లోకల్ ఇన్చార్జిలతో లోకల్ లీడర్లు, నాయకులు, కార్యకర్తలకు, ఎలాంటి లాభం లేదని, లాభం లేకపోగా పెత్తనం ఎక్కువైందని, గ్రామాలలో కార్యకర్తలకు ఏం చెప్పాలో తెలియక ఇబ్బందులకు గురవుతున్నామని అసహనానికి గురవుతున్నారు.

కరెంట్ వెలుగుల బీఆర్ఎస్ ఉండాలా..?
కటిక చీకట్ల కాంగ్రెస్ కావాలా..?

- ఎన్నికల ప్రచారంలో

ఎమ్మెల్యే అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్

నవతెలంగాణ-డిచ్‌పల్లి

కరెంట్ వెలుగుల బీఆర్ఎస్ ఉండాలా..?, కటిక చీకట్ల కాంగ్రెస్ కావాలా..? అని ఎమ్మెల్యే అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్ ప్రశ్నించారు. రైతు బంధును అడ్డుకున్న కాంగ్రెస్, బీజేపీ పార్టీలకు ఓటుతో తగిన రీతిలో బుద్ధి చెప్పాలని అన్నారు. హనుమంతుడి గుడి లేని ఊరు లేదు.. కెసిఆర్ సంక్షేమ ఫలాలు అందని ఇల్లు లేదని వివరించారు. సోమవారం ఎన్నికల ప్రచారంలో భాగంగా ఇందల్‌వాయి మండలం గన్నారం, సిరికొండ మండలంలోని సిరికొండ, గడ్కోల్, ముషీర్‌నగర్, హుస్సేన్‌నగర్, మెట్టు మర్రి తండా, కొండూరు, తాళ్ల రామడుగు, గడ్డ మీది తండా గ్రామాల్లో ఎన్నికల ప్రచారంలో బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 'కాంగ్రెస్ హయాంలో కరెంట్ కష్టాలను.. ఎట్ల మర్చిపోతారన్నారు. కరెంట్ ఎప్పుడొస్తదో తెల్వక కళ్లల్లో ఒత్తులేసుకోని.. మడి తడుపుకోడానికి రాత్రుళ్లు జాగారం చేసి.. నిద్రలు లేక అన్నదాత అరిగోసలు పడ్డారని తెలిపారు. ఏనాడూ 3-4 గంటలు మించి వ్యవసాయానికి కరెంట్ ఇచ్చిన పాపాన పోలేదన్నారు. ఆనాడు ఏడ చూసినా కాలిపోయే మోటర్లు.. పేలిపోయే ట్రాన్స్‌ఫార్మర్లు.. కరెంట్ కోసం రైతుల ధర్నాలు.. సబ్‌స్టేషన్ల మీద దాడులే కనిపించేవి.. రాత్రుల్లో రైతన్నలు కరెంటు కోసం బావుల దగ్గరకు వెళ్లి కరెంట్ షాక్కు గురై ఎందరో రైతులు బలైపోయారు. కాంగ్రెస్ బిజెపి హయాంలో కానీ కెసిఆర్ పాలనలో ఇప్పుడు 24 గంటలు ఉచిత కరెంటు ఇవ్వడం వల్ల, పుట్లకొద్ది ధాన్య రాశులుగా పండిస్తున్నారని, పండిన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి రైతు ఖాతాలో నేరుగా జమచేస్తున్న' ఘనత ముఖ్యమంత్రి కేసీఆర్‌దేనన్నారు. ఇప్పటి వరకు నేను అభివృద్ధి చేశానని నమ్మితేనే మీరు ఓటు వేయండి.. చేసిన అభివృద్ధిలో ఏమైనా పొరపాట్లు ఉన్నా ఇక నుంచి ప్రతి ఒక్కరూ నేరుగా తనవద్దకు వచ్చి అడగవచ్చని అన్నారు. అందరికీ అందుబాటులో ఉండే నాలాంటి నాయకుడు కావాలా...? లేదంటే పనులు కావాలంటే నిజామాబాద్, హైదరాబాద్.. వెళ్లి చెప్పే పరిస్థితిలో ఉన్న నాయకుడు కావాలా..? ప్రజలు ఆలోచించుకోవాలన్నారు. ఇప్పటివరకు మండలంలో కోట్ల రూపాయల నిధులతో అభివృద్ధి పనులు చేశానని చెప్పారు. మీరంతా ఆశీర్వదిస్తే నేను మీ తరఫున రెట్టింపు ఉత్సాహంతో మరింత అభివృద్ధి చేసి చూపిస్తానని పేర్కొన్నారు.



మాట్లాడుతున్న బాజిరెడ్డి గోవర్ధన్

మాకే ఓటేయండి

- ఓటర్లకు ఫోన్‌కాల్స్

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ



ఎమ్మెల్యేగా నిలబడిన అభ్యర్థులు తమకే ఓటు వేయాలని ఓటర్లను కోరుతున్నారు. ఇందుకుగానూ కిందిస్థాయి సిబ్బందిని నియమించుకుని వారితో ఫోన్ కాల్స్ చేయిస్తూ.. 'మీ ఓటు తప్పకుండా మాకే వేయాలి.' అంటూ కోరుతున్నారు.

ఈ నెల 30న పోలింగ్ ఉండటంతో ఫోన్ కాల్స్ చేయడం పెరిగింది. ఒక్కో ఓటరకు రోజువారీగా రెండు లేదా మూడు ఫోన్స్ కాల్స్ వస్తున్నాయి. అధికార పార్టీకి చెందిన అభ్యర్థులైతే.. 'వారు ఈ ఐదేండ్లలో చేసిన అభివృద్ధిని తమ వాయిస్ కాల్ ద్వారా వినిపిస్తున్నారు. ఇతర పార్టీల అభ్యర్థులైతే ఐదేండ్లలో ప్రభుత్వ వ్యతిరేకత, తాము గెలిస్తే చేపట్టబోయే అంశాలను వివరిస్తూ.. ఓటర్లను ఓటు తమకే వేయాలని కోరుతున్నారు. ఇదిలా ఉండగా.. అధికార పార్టీకి చెందిన అభ్యర్థులు కేవలం ఓట్లప్పుడే ఫోన్లు చేసి ఓట్లు అడగడం కంటే.. గతంలోనే 'మీకున్న సమస్యలేంటి..?, ఆ సమస్యలు పరిష్కారమయ్యాయా లేదా?' అనే వాటిపై ఫోన్ కాల్స్ చేస్తే బాగుండేదని ఓటర్లు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

సదాశివనగర్‌లో బీఆర్ఎస్ ర్యాలీ

నవతెలంగాణ-సదాశివనగర్

మండల కేంద్రంలో బి.ఆర్.ఎస్ ఆధ్వర్యంలో కార్యకర్తలు సోమవారం భారీ ర్యాలీ నిర్వహించారు. ఎల్లారెడ్డి ఎమ్మెల్యే అభ్యర్థి జాజాల సురెందర్‌ను గెలుపు కోసం భారీ ర్యాలీ చేపట్టారు. గ్రామంలోని అన్ని వీధుల్లో కారు గుర్తుకే ఓటు వేసి గెలిపించాలని నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

29, 30 తేదీలలో రాజకీయ ప్రకటనలకు
ముందస్తు అనుమతి తీసుకోవాలి

- జిల్లా ఎన్నికల అధికారి జితేష్ వి పాటిల్

నవతెలంగాణ-కామారెడ్డి

రాష్ట్ర శాసనసభకు జరిగే ఎన్నికలలో కామారెడ్డి, జుక్కల్, ఎలారెడ్డి నియోజకవర్గాల నుంచి పోటీలో నిలిచిన అభ్యర్థులు పోలింగ్‌కు రెండు రోజుల ముందు ఈ నెల 29, 30 తేదీలలో రాజకీయ ప్రకటనలకు సంబంధించి ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా, సామాజిక మాధ్యమాలలో ప్రసారానికి జిల్లా మీడియా సర్టిఫికేషన్ అండ్ మానిటరింగ్ కమిటీ నుంచి ముందస్తు అనుమతి పొందవలసినదిగా జిల్లా ఎన్నికల అధికారి జితేష్ వి పాటిల్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజా ప్రాతినిధ్య చట్టం 1951 ప్రకారం రాజకీయపరమైన ప్రకటనలకు తప్పనిసరిగా ముందస్తు అనుమతి పొందవలసి ఉంటుందని స్పష్టం చేశారు. చివరి క్షణంలో జారీ చేసే రాజకీయ ప్రకటనలు ఓటర్లను తప్పుదారి పట్టించిన సందర్భాలలో బాధిత అభ్యర్థులు అటువంటి ప్రకటనలపై స్పష్టత ఇచ్చే అవకాశం ఉండదని, అటువంటి ఘటనలు పునరావృతం కాకుండా, ఆవేశపూరితంగా, తప్పుదారి పట్టించే లేదా ద్వేషపూరిత ప్రకటనలతో ఓటర్లు ప్రభావితం కాకుండా ఉండేందుకు రాజ్యాంగంలోని 324 నిబంధననుసరించి భారత ఎన్నికల సంఘం ఈ నిర్ణయం చేసిందని కలెక్టర్ తెలిపారు. పోలింగ్ రోజు, పోలింగ్ రోజుకు ఒక రోజు ముందు ప్రింట్ మీడియా ప్రకటనల (కంటెంట్)ను జిల్లా ఎంసిఎంసికి రెండు రోజుల ముందు నుంచి సమర్పించి ధ్రువీకరింపచేసుకోవాలన్నారు. అభ్యర్థులు తక్షణమే ముందస్తు ఆమోదం పొందేందుకు తగిన ఏర్పాట్లు చేయడం జరిగిందని జిల్లా ఎన్నికల అధికారి స్పష్టం చేశారు.

పోలింగ్ కేంద్రాలను సందర్శించిన ఎస్పీ

నవతెలంగాణ-లింగంపేట్



పోలింగ్ కేంద్రాలను పరిశీలిస్తున్న ఎస్పీ

మండల కేంద్రంలోని బాలుర ఉన్నత పాఠశాల మోతే గ్రామంలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాలను సోమవారం కామారెడ్డి జిల్లా ఎస్పీ సింధు శర్మ తనిఖీ చేశారు. మండలంలోని మోతే, లింగంపేట్ గ్రామాల్లో గల ఐదు పోలింగ్ కేంద్రాలను సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలుగా గుర్తించారు. ఎన్నికల సందర్భంగా పోలింగ్ కేంద్రాల్లో ఎటువంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా తీసుకోవాల్సిన చర్యలను ఎస్పీ స్థానిక పోలీస్ సిబ్బందికి సూచనలు చేశారు. ఓటర్లు తమ ఓటు హక్కును సక్రమంగా సద్వినియోగం చేసుకునేలా చూడాలన్నారు. శాంతిభద్రతలు లోపించకుండా జాగ్రత్త పడాలన్నారు. ఎస్పీ వెంట స్థానిక ఎస్సై ప్రభాకర్‌తో పాటు పోలీస్ సిబ్బంది ఉన్నారు.

మద్దికుంట ఆలయాన్ని దర్శించుకున్న రాష్ట్ర గ్రంథాలయ చైర్మన్

నవతెలంగాణ-రామారెడ్డి



చైర్మెన్‌కు సన్మానం

మండలం లోని మద్దికుంటలో వెలిసిన శ్రీ స్వయంభు బుగ్గ రామలింగేశ్వర స్వామి ఆలయాన్ని సోమవారం రాష్ట్ర గ్రంథాలయ చైర్మన్ ఆయచిత్త శ్రీధర్ శర్మ దర్శించు కున్నారు. ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు తీర్చుకున్నారు. ఆలయ పూజారులు ఆలయ చరిత్ర వివరించారు. ఆలయ కమిటీ శాలువాతో సన్మానించి, స్వామివారి జ్ఞాపికను, తీర్థ ప్రసాదాలు అందజేశారు. కార్యక్రమంలో ఎంపీపీ దశరథ్‌రెడ్డి, ఆలయ కమిటీ చైర్మన్ లచ్చిరెడ్డి, సర్పంచుల ఫోరం అధ్యక్షులు బొమ్మిడి రాంరెడ్డి, ఎంపీటీసీ రాజేందర్, బిఆర్ఎస్ గ్రామ అధ్యక్షులు గజ్జల శంకర్, ఆలయ పూజారులు ప్రభాకర్ స్వామి, గణేష్ స్వామి, బాలు స్వామి తదితరులు పాల్గొన్నారు.

మంచిప్ప వాసికి ఘనంగా సన్మానం

నవతెలంగాణ-మోపాల్

మండలంలోని మంచిప్ప గ్రామానికి చెందిన ఎస్.కె నేహా అంతర్జాతీయ కుస్తీ పోటీలలో సిల్వర్ పథకం సాధించింది. అందుకుగాను ఆమెకు గ్రామస్తులందరూ భారీ ర్యాలీ చేపట్టి సన్మానించారు. ఈ సందర్భంగా సర్పంచ్ ఇందూర్ సిద్ధార్థ మాట్లాడుతూ నేహా తమ గ్రామాన్ని అంతర్జాతీయ స్థాయికి తీసుకెళ్లిందని ఆమె సాధించిన పథకం మా గ్రామానికి కాకుండా జిల్లాకు కూడా గర్వకారణమని ఆమెను ఆదర్శంగా తీసుకొని మిగతా యువతీ యువకులు కూడా అన్నీ రంగాల్లో రాణించాలన్నారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ జగదీష్, అజీమ్, సాయిరాం తదితరులు పాల్గొన్నారు.



హనుమంత్ షిండేకు మద్దతు తెలిపిన పుల్కల్ గ్రామ మున్నూరు కాపులు

నవతెలంగాణ-బిచ్కుంద



ఎమ్మెల్యే షిండే సమక్షంలో చేరిన మున్నూరుకాపులు

బిచ్కుంద మండలం లోని పుల్కల్ గ్రామానికి చెందిన 200 మున్నూరు కాపు కుటుంబాలు గ్రామంలో సమావేశం ఏర్పాటు చేసి బీఆర్ఎస్ అభ్యర్థి ఎమ్మెల్యే హనుమంత్ షిండేకు ఏకగ్రీవంగా మద్దతు తెలిపేందుకు తీర్మానం చేసి మండల కేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్యే హనుమంత్ షిండేను కలిసి 12 వందల మున్నూరు కాపు ఓటర్ల మద్దతు తెలుపుతూ కొందరు వివిధ పార్టీలో నుండి హన్మంత్ షిండే సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలోకి చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే హనుమంత్ షిండే మాట్లాడుతూ మున్నూరు కాపు కులస్తుల అభివృద్ధికి తన వంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని తన రాజకీయ గురువు మాజీ జెడ్పిటిసి, ఏఎంసీ చైర్మన్ శ్రీహరి చూపిన రాజకీయ అడుగుజాడల్లో నడిచి నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేశానని నియోజకవర్గంలోని మున్నూరు కాపు కులస్తులతో తన విద్యార్థి దశ నుంచే తనకు ఎనలేని అనుబంధం ఉందని వారి అభివృద్ధికి తన కృషి ఎల్లప్పుడూ ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ అధ్యక్షులు మనోహర్, కార్యదర్శి రాజు, గుడాల శ్రీనివాస్, నాందేవ్, తోటకిషన్, జగడంనారాయణ, మున్నూరు కాపు కులస్తులు గ్రామస్తులు ఉన్నారు

బీఆర్ఎస్‌తో విరక్తి చెందారు

నవతెలంగాణ-మోపాల్

ప్రజలు బీఆర్ఎస్ పాలనతో విరక్తి చెందారని ఎక్కడ చూసిన అవినీతి తప్ప నిజమైన పేదలకు ప్రతిఫలాలు అందడం లేదని, ఈ తొమ్మిది సంవత్సరాల పాలన మూడు రోజుల్లో విరగడైపోతుందని.. వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వమేనని మాజీ విండో చైర్మన్ సూర్య రెడ్డి అన్నారు. సోమవారం మండల కేంద్రంతో పాటు వివిధ గ్రామాలలో మండల అధ్యక్షుడు సాయిరెడ్డితో కలిసి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా సాయిరెడ్డి మాట్లాడుతూ.. మన ప్రభుత్వం కర్షక, నిరుపేదల ప్రభుత్వమని ఆయన తెలిపారు. ఆరు గ్యారంటీ పథకాల గురించి ప్రతి ఒక్కరికి వివరిస్తూ అంతే కాకుండా కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఏక కాలంలో రుణమాఫీ చేస్తారని, ముఖ్యంగా సౌభాగ్య పథకం, ఆడవారికి ఉచిత బస్సు ప్రయాణం లాంటి ఎన్నో పథకాలు కాంగ్రెస్ వల్లనే సాధ్యమవుతాయని తెలిపారు. ప్రతి ఒక్కరూ ఆలోచించి తమ అమూల్యమైన ఓటును డాక్టర్ భూపతిరెడ్డికి వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు.

బీఆర్ఎస్‌లో పలువురి చేరిక



బీఆర్ఎస్‌లో చేరిన వారికి కండువా కప్పిన మంత్రి వేముల

నవతెలంగాణ-కమ్మర్‌పల్లి

రాష్ట్రంలో ముఖ్యమంత్రి కేసిఆర్ అందిస్తున్న జనరంజక పాలన, బాల్కొండ నియోజకవర్గంలో జరిగిన అభివృద్ధి, సంక్షేమ పథకాలకు ఆకర్షితులై నియోజకవర్గం లోని వివిధ గ్రామాలకు చెందిన ముఖ్య నాయకులు,యువకులు ఇతర పార్టీ కార్యకర్తలు రాష్ట్ర రోడ్ల భవనాలు శాఖ మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి సమక్షంలో బుధవారం బీఆర్ఎస్ పార్టీలో చేరారు.

పార్టీలో చేరిన వారిలో కమ్మర్ పల్లి మండలం కొనసముందర్ గ్రామానికి చెందిన వంజరి సంఘం యూత్ సభ్యులు, మోర్తాడ్ మండలం తిమ్మాపూర్ గ్రామం నుండి అశోక్ రెడ్డి, మనోహర్ రెడ్డి అద్వర్యంతో యంగ్ బాయ్స్ యూత్ నుండి రాజేందర్, యూత్ సభ్యులు, రమేష్ ఆధ్వర్యంలో 20 మంది యువకులు పార్టీలో చేరారు. వెల్కటూర్ గ్రామం నుండి రెడ్డీస్ యూత్ యువజన సభ్యులు, భీంగల్ మండలం ముచ్కూర్ గ్రామం నుండి పాలేపు గంగా చరణ్, కాంగ్రెస్‌పార్టీకి చెందిన అయిత భాస్కర్, పాలేపు రాజ్ కుమార్ టిఆర్ఎస్ పార్టీ కండువా కప్పుకున్నారు. వారికి గులాబీ కండువా కప్పి పార్టీలోకి మంత్రి సాదరంగా ఆహ్వానించారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, బిఆర్ఎస్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో సర్పంచ్ చేరిక



కాంగ్రెస్‌లో చేరిన సర్పంచ్

నవతెలంగాణ-జక్రాన్‌పల్లి

మండలంలోని లక్ష్మాపూర్ సర్పంచ్ కైలాస్ బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్ పార్టీలో చేరారు. రూరల్ అభ్యర్థి భూపతిరెడ్డి వారికి కాంగ్రెస్ కండువాలు కప్పి ఆహ్వానించారు. బీఆర్ఎస్ పార్టీలో సర్పంచ్‌లను, నాయకులను, ప్రజలను ఎవరిని కూడా పట్టించుకోవడం లేదు, కాబట్టి బీఆర్ఎస్‌కు రాజీనామా చేసి కాంగ్రెస్‌లో చేరినట్టు సర్పంచ్ తెలిపారు. గ్రామంలోని ప్రజలందరూ కాంగ్రెస్ వైపు మొగ్గుచూపుటము మార్పు కోరుకోవడం వల్ల ప్రజల అభిప్రాయం మేరకు కాంగ్రెస్ పార్టీలో చేరినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ డిసిఎంఎస్ చైర్మన్ సాయిరెడ్డి, మాజీ ఎంపీపీ అనంత్ రెడ్డి, అప్పల రాజన్న, జిల్లా మండల కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

అనాథ శవానికి అంత్యక్రియలు

నవతెలంగాణ-కంఠేశ్వర్

గత వారం రోజుల క్రితం ఆనారోగ్యంతో మృతిచెందిన గుర్తు తెలియని ఓ అనాధ శవానికి అంత్యక్రియలు నిర్వహించాలని 3వ టౌణా పోలీస్ సిబ్బంది కోరగా సోమవారం ఇందూరు యువత స్వచ్ఛంద సేవా సంస్థ ఆద్వర్యంలో దేవి టాకీస్ చౌరస్తా వద్ద గల సార్వజనిక్ స్మశాన వాటికలో అంత్యక్రియలు నిర్వహించినట్టు వ్యవస్థాపక అధ్యక్షుడు డాక్టర్ మద్దుకూరి సాయిబాబు తెలిపారు. కార్యక్రమంలో ఇందూరు యువత ఈ.సి మెంబర్ కాసుల సాయితేజ, జయదేవ్, పోలీస్ సిబ్బంది సంజీవ్ తదితరులు పాల్గొన్నారు.

తూము కాలువల మరమ్మతులు

నవతెలంగాణ-కమ్మర్‌పల్లి

మండలంలోని నాగపూర్ గ్రామంలో ఐసీఐసీఐ ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో సోమవారం ఊర చెరువు కాలువలు తూము మరమ్మత్తు పనులు ప్రారంభించారు. ఎంపీటీసీ సభ్యురాలు దుబ్బాక సుప్రియ, సర్పంచ్ పాలెపు సాయమ్మ మరమ్మతు పనులను ప్రారంభించారు. తుమ్ము మరమ్మతు పనులు నిర్వహిస్తున్న ఐసీఐసీఐ ఫౌండేషన్ సభ్యులకు గ్రామస్తుల తరఫున ఎంపీటీసీ, సర్పంచ్ కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఐసీఐసీఐ ఫౌండేషన్ కమ్యూనిటీ ఫెసిటేటర్ చింత శ్రీనివాస్, గ్రామ అభివృద్ధి కమిటీ చైర్మన్ బసకొండ మహేష్, నీటిపారుదల అధ్యక్షులు ఎలిగేటి గణేష్, ఆయకట్టు రైతులు మల్లేష్, శ్రీనివాస్, మనోజ్, రవి, కిరణ్, బాలు, మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

రైతునోటికాడి బుక్కను లాక్కున్న కాంగ్రెస్

- రైతుబంధు ఆపించిన కాంగ్రెస్‌కు ఓట్లతో బుద్ధిచెప్పాలి
- ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత

నవతెలంగాణ-కంఠేశ్వర్



మాట్లాడుతున్న ఎమ్మెల్సీ కవిత

రైతుబంధు పథకాన్ని కాంగ్రెస్ పార్టీ వెంటబడి మరీ నిలిపివేయించిందని, రైతుల నోటి కాడి బుక్కను లాక్కొని ఆ పార్టీ రైతు వ్యతిరేకతను చాటుకుందని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత నిప్పులు చెరిగారు. రైతు బంధు ఇప్పటికే అమల్లో ఉన్న పథకమని, 10 సార్లు రైతు బంధ పథకం కింద రైతుల ఖాతాలో ప్రభుత్వం డబ్బు జమ చేసిందని గుర్తు చేశారు. అది ఎన్నికల మెనిఫెస్టోలో పెట్టకున్నా ప్రవేశపెట్టిన పథకం అని చెప్పారు. రైతుబంధు నిలిపివేయించిన కాంగ్రెస్ పార్టీకి బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. నిజామాబాద్‌లోని తన క్యాంపు కార్యాలయంలో సోమవారం విలేకరుల సమావేశం నిర్వహించి మాట్లాడారు.

కాంగ్రెస్ పార్టీ నాయకులు వెంటబడి రైతు బంధు పథకాన్ని ఆపించారని మండిపడ్డారు. ఈ పథకం కింద 65 లక్షల మంది రైతులకు రూ.72 వేల కోట్ల మేర నిధులను ఇచ్చామని, దాంతో రైతులు బీఆర్ఎస్ వైపు ఉన్నారన్న అభద్రతతో కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేసిందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు రైతు వ్యతిరేకతను చాటుకున్నారని, రైతుల నోటికాడి బుక్కను గుంజుకున్నారని నిప్పులు చెరిగారు. రైతురుణ మాఫీని ఆపిందని, రైతు వ్యతిరేక వైఖరిని కాంగ్రెస్ పార్టీ మరోసారి రుజువు చేసుకుందని స్పష్టం చేశారు. నోటికాడి బుక్కను గుంజుకుంటున్న కాంగ్రెస్ పార్టీని గుర్తుకు తెచ్చుకొని ఆ పార్టీకి వ్యతిరేకంగా ఓటేసి తగిన బుద్ధిచెప్పాలని రైతులకు పిలుపునిచ్చారు.

గత ఐదారు రోజులుగా ప్రధాని, ఇతర రాష్ట్రాల సీఎంలు, కాంగ్రెస్ అగ్రనాయకులు వచ్చి ప్రచారం చేస్తున్నారని, పంటలు మంచి చేతికొచ్చే సమయంలో మిడతల దండు వచ్చి పంటలను ఎలా నాశనం చేస్తుందో అలా తెలంగాణ మీద పడడానికి వస్తు న్నారని విమర్శించారు. తెలంగాణ కోసం పోరాటం చేసిన నాడు రాహుల్ గాంధీ, ప్రియాంకా గాంధీ ఎక్కడున్నారని ప్రశ్నించారు. సకల జనల సమ్మె, పెన్ డౌన్, గన్ డౌన్ వంటి కార్యక్రమాలు చేపట్టి తండ్లాడి తెలంగాణను తెచ్చుకున్నామని, రాష్ట్రం వచ్చిన తర్వాత పార్లమెంటులో కాంగ్రెస్ నాయకులు ఆంధ్రా హక్కుల గురించి మాట్లాడారు. కానీ తెలంగాణ హక్కు గురించి మాట్లా డలేదని తెలిపారు. తెలంగాణలోని 7 మండ లాలను అప్రజా స్వామికంగా, రాజ్యాంగ విరుద్ధంగా ఆంధ్రలో కలిపినప్పుడు, కేంద్రం విభజన హామీలను అమలు చేయకపోతే కాంగ్రెస్ నాయకులకు మాట్లాడడానికి నోరు రాలేదని మండిపడ్డారు.

హరీష్‌రావు వ్యాఖ్యల వల్లే రైతుబంధు ఆగింది

- కాంగ్రెస్ పార్టీ బాల్కొండ అభ్యర్థి ముత్యాల సునీల్ కుమార్

నవతెలంగాణ-భీంగల్



హరీశ్‌రావు దిష్టిబొమ్మ దహనం చేస్తున్న కాంగ్రెస్ నాయకులు

హరీష్ రావు వ్యాఖ్యల వల్లే రైతుబంధు ఆగిందని కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి ముత్యాల సునీల్ కుమార్ అన్నారు. పట్టణ కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ నాయకుల ఆధ్వర్యంలో హరీష్ రావు దిష్టిబొమ్మను దహనం చేశారు. సునీల్ కుమార్ మాట్లాడుతూ బీఆర్ఎస్ పార్టీ నాయకులు రాజకీయ లబ్ధి పొందేందుకు ప్రజలతో, రైతులతో ఆటలాడుతున్నారని మండిపడ్డారు. ఇందులో భాగంగానే కేంద్ర ఎన్నికల కమిషన్ రైతుబంధును ఎన్నికల ప్రచారంలో ఎక్కడ వాడకుండా అందించాలని రాష్ట్ర ప్రభుత్వానికి ఆదేశాలను జారీ చేసినా హరీష్‌రావు అత్యుత్సాహం ప్రదర్శించి ప్రచార సభలో రైతుబంధు రైతులకు మంగళవారం ఖాతాలలో జమ కానున్నట్లు చేసినటువంటి వ్యాఖ్యలకు వల్లే రైతుబంధు ఆగినట్టు ఎన్నికల కమిషన్ తెలిపిందన్నారు. రైతుబంధు అందుతుందనుకున్న రైతుల ఆశలపై హరీష్ రావు నీళ్ల చల్లారని మండిపడ్డారు. రైతులకు కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే ఎకరానికి సంవత్సరానికి 15000 పెట్టుబడి సాయం అందిస్తామని అన్ని పంటలకు మద్దతు ధరలు అందిస్తామని రైతులకు ఏకకాలంలో రెండు లక్షల రుణమాఫీ చేస్తామని రైతు వ్యతిరేక బీఆర్ఎస్ పార్టీని తరిమికొట్టి కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో ప్రోత్సాహక బహుమతులు అందజేత



క్రీడాపోటీల్లో పాల్గొన్న విద్యార్థులు

నవతెలంగాణ-ఆర్మూర్

పట్టణంలోని జావిద్‌బాయ్ మినీ స్టేడియంలో అండర్-12 క్రికెట్ పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రోటరీ క్లబ్ ఆఫ్ ఆధ్వర్యంలో సోమవారం క్రీడాకారులకు జ్యూస్ బాటిల్స్ ప్రోత్సాహక బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో రోటరీ అధ్యక్షులు పట్వారీ గోపికృష్ణ, కార్యదర్శి పట్వారి తులసి, కోశాధికారి లక్ష్మీనారాయణ రోటరీ సభ్యులు క్రీడాకారుల కోచ్‌లు తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ అభ్యర్థిని గెలిపించండి

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ



మాట్లాడుతున్న సీపీఐ నగర కార్యదర్శి ఓమయ్య

కాంగ్రెస్ అభ్యర్థి షబ్బీర్ అలీని భారీ మెజార్టీతో గెలిపించండి అని సిపిఐ నగర కార్యదర్శి వై.ఓమయ్య అన్నారు. సిపిఐ కార్యాలయంలో అర్బన్ సోమవారం ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిఆర్ఎస్ ప్రభుత్వం పది సంవత్సరాల కాలంలో ప్రజలకు చేసింది శూన్యం అన్నారు. నియామకాల పేరుతో ఓట్లు వేసుకొని ఒక్క నిరుద్యోగికి ఉద్యోగ ,ఉపాధి అవకాశాలు కల్పించలేదన్నారు. నగర అభివృద్ధి పేరుతో వేలకోట్ల రూపాయలు ప్రజాధనాన్ని గణేష్ గుప్తా దుర్వినియోగం చేశాడని అన్నారు. నేటికీ కాలనీలలో రోడ్లు, డ్రైనేజీలు, మంచినీటి సమస్యలు పరిష్కరించలేదన్నారు. నిజామా బాద్ నగరంలో ప్రభుత్వ స్థలాలు కబ్జాలకు గురయ్యాయని, లక్ష పైచిలుకు ఇండ్లు లేని నిరుపేదలు ఉంటే ఒకరికైనా డబుల్ బెడ్ రూమ్ ఇవ్వలేదని సర్వేల పేరుతో ప్రజలను మభ్య పెట్టారని అన్నారు. దళితబంధు పథకం వారి కార్యకర్తలకు మాత్రమే ఇచ్చారని అర్హులైన దళితులకు దళిత బంధు రాలేదు అన్నారు. అహంకారంతో విర్రవీగుతున బిఆర్ఎస్ ను ఓడించాలని, మతం పేరుతో ప్రజల మధ్య చిచ్చు పెడుతున్నా బిజెపిని ఓడించాలని, 6 గ్యారంటీలతో ప్రజల ముందుకు వస్తున్న కాంగ్రెస్ అభ్యర్థి షబ్బీర్ అలీ ని అధిక మెజార్టీతో నిజామాబాద్ నగర ప్రజలు గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నగర నాయకులు హనుమాన్లు, ర ంజిత్, కే గంగాధర్, ఇమ్రాన్ అలీ, సఖి సురేష్, ఫిరోజ్, భా నుచందర్, రాధా కుమార్, అమర్ తదితరులు పాల్గొన్నారు

ఘనంగా కార్తీక పౌర్ణమి వేడుకలు



ఆలయంలో మున్సిపల్ చైర్‌పర్సన్ పూజలు

నవతెలంగాణ-ఆర్మూర్

కార్తీక పౌర్ణమి సందర్భంగా సోమవారం పట్టణంలోని సిద్దుల గుట్ట శివాలయంలో, జంబి హనుమాన్ ఆలయం వద్ద పట్టణంలోని పెర్కిట్ శ్రీ రమ సత్యనారాయణ ఆలయం మామిడి పల్లి హనుమాన్ ఆలయాల వద్ద ప్రత్యేక పూజలు అభిషేకాలు నిర్వహించారు. పట్టణంలోని నరసింహస్వామి మందిరంలో జరిగిన కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ పండిత్ వినీత పవన్ పాల్గొని దీప దాన కార్యక్రమం నిర్వహించినారు. మహిళలు ఇళ్లల్లో తులసి లగ్గాలు నిర్వహించారు.

మోసపోకండి గోసపడతారు

- ప్రతి గుంటకు సాగునీరు అందిస్తా
- ఎమ్మెల్యే జాజాల సురేందర్

నవతెలంగాణ-లింగంపేట్

కాంగ్రెస్ పార్టీ మాయమాటలు నమ్మి మోసపోకండి.. తర్వాత గోసపడతారని ఎల్లారెడ్డి శాసనసభ్యులు జాజాల సురేందర్ అన్నారు. శనివారం లింగంపేట్ మండలంలో ప్రచార కార్యక్రమంలో భాగంగా అయ్యపల్లి అటవీ ప్రాంతంలోని ప్రభు స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అయ్యపల్లి, శెట్పల్లి, పర్మల్ల, ఎక్కపల్లి, సజ్జనపల్లి, శెట్పల్లి సంగారెడ్డి, మాలపాటి, రాంపూర్, జల్దిపల్లి, భవానిపేట్, మంబోజిపేట్, కంచుమల్, కొండాపూర్ గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. మహిళలు బోనాలు, మంగళహారతులు, డప్పుచప్పుళ్లతో ఘన స్వాగతం పలికారు. శెట్టిపల్లి సంగారెడ్డిలో గ్రామస్తులను ఉద్దేశించి ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీల పేరుతో ప్రజలను మోసం చేస్తుందని అన్నారు. కర్ణాటకలో కాంగ్రెస్‌కు అక్కడి ప్రజలు పట్టం కడితే ఇచ్చిన గ్యారంటీలు అమలు చేయలేదన్నారు. బొల్లారం సమీపంలో లిఫ్ట్ ఇరిగేషన్ ఏర్పాటు చేసి దాని ద్వారా నాగిరెడ్డిపేట్, లింగంపేట మండలంలోని గ్రామాలకు ప్రతి గుంటకూ సాగునీరు అందించి


మాట్లాడుతున్న ఎమ్మెల్యే జాజాల సురేందర్

తీరుతానన్నారు. గెలిచిన ఆరు నెలల్లోనే ఇచ్చిన హామీలు నెరవేరుస్తానన్నారు. దీంతో రైతులు 360 రోజులు పంటలు సాగు చేసుకోవచ్చని సూచించారు. సదాశివనగర్ మండలంలోని లింగంపల్లి గ్రామ సమీపంలో ఫ్రూట్ ప్రాసింగ్ పరిశ్రమ ఏర్పాటు చేసి నిరుద్యోగ యువతీ యువకులకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామన్నారు. అంతేకాకుండా ముఖ్యమంత్రి కెసిఆర్ కామారెడ్డి నుంచి పోటీ చేయడంతో చుట్టుపక్కల ఐటీ కంపెనీలు ఏర్పడతాయని ఉద్యోగ అవకాశాలు లభిస్తాయన్నారు. మరొకసారి అవకాశం ఇచ్చి గెలిపించాలని కంటికి రెప్పలా కాపాడుకుంటారని ఆయన భరోసా ఇచ్చారు. కాంగ్రెస్ పార్టీ కావాలనే రైతుబంధు పథకాన్ని నిలిపివేసిందని రైతుబంధు పథకం కావాలంటే బీఆర్ఎస్ పార్టీకి ఓటు వేసి గెలిపించాలని అన్నారు. రైతుబంధు వద్దనుకుంటే కాంగ్రెస్ పార్టీకి వేయాలన్నారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఓడిపోతాననే భయంతో లక్షల రూపాయల ఆశచూపి సర్పంచులను కొనుగోలు చేస్తుందని అయినప్పటికి సర్పంచులు పార్టీ మారినంత మాత్రాన ప్రజలు మాత్రం తమ వైపే ఉన్నారన్నారు. శెట్టిపల్లి సంగారెడ్డి సర్వేనెంబర్ 1429లో అసైన్మెంట్ భూ సమస్య పరిష్కరిస్తానని, అరులైన వారికి పట్టాలందిస్తానన్నారు. అనంతరం శెట్పల్లి గ్రామానికి చెందిన పలువురు యువకులు స్వచ్ఛందంగా బీఆర్ఎస్ పార్టీలో చేరారు. వారికి కండువాలు కప్పి స్వాగతం పలికారు. ఈ ప్రచారంలో జిల్లా గ్రంథాలయ మాజీ చైర్మన్ ఎదురుగట్ల సంపత్‌గౌడ్, ఎల్లారెడ్డి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సిద్ధారెడ్డి, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు దివిటి రమేష్, లింగంపేట్ సింగల్ విండో చైర్మన్ దేవేందర్‌రెడ్డి, ఎల్లారెడ్డి మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ నరహరి, సర్పంచులు అనిల్‌రెడ్డి, పర్వయ్య, పద్మ గంగారెడ్డి, పోచయ్య, రవీందర్, ఆకుతోట నరసమ్మ ప్రకాష్, చంద్రయ్య, సత్యనారాయణ, ఆలకుంట అనుమవ్వ, తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో చేరిన బీజేపీ ఓబిసి మోర్చా మండలాధ్యక్షుడు


కాంగ్రెస్‌లో చేరిన రామారావు

నవతెలంగాణ-గాంధారి

మండలంలోని మాతుసంగెం గ్రామానికి చెందిన భారతీయ జనతా పార్టీ ఓబిసి మోర్చా మండల అధ్యక్షుడు రామారావు కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఆయనతో పాటు పార్టీ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

బాగేపల్లిలో గడపగడపకూ ప్రచారం


ప్రచారం చేస్తున్న కాంగ్రెస్ నాయకులు

నవతెలంగాణ-రెంజల్

మండలంలోని బాగేపల్లి గ్రామంలో కిసాన్ సెల్ మండలాధ్యక్షులు ఆగంటి సురేందర్‌గౌడ్ ఆధ్వర్యంలో గడపగడపకూ ప్రచారాన్ని నిర్వహించారు. ఆరు గ్యారెంటీ పథకాలతో ముందుకు వచ్చిన కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి కాంగ్రెస్ అభ్యర్థి పి.సుదర్శన్‌రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలుపొందించాలని ప్రచారం చేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ప్రవీణ్ గౌడ్, ఉప్పరి నాగయ్య, సాయికిరణ్, సర్వేశ్వర్, సాయిలు తదితరులు పాల్గొన్నారు.

సాటాపూర్‌లో కాంగ్రెస్ విస్తృత ప్రచారం


కాంగ్రెస్ నాయకుల ప్రచారం

నవతెలంగాణ-రెంజల్

మండలంలోని సాటాపూర్ గ్రామంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు లచ్చేవార్ నితీన్ ఆధ్వర్యంలో సోమవారం విస్తృత ప్రచారానికి శ్రీకారం చుట్టారు. భాజాభజంత్రీలతో గ్రామంలోని ప్రధాన వీధుల గుండా ప్రచారం నిర్వహించారు. అనంతరం గ్రామంలోని తండాలో సైతం ఆయన ప్రచారాన్ని చేపట్టి.. కాంగ్రెస్ అభ్యర్థి పొద్దుటూరు సుదర్శన్‌రెడ్డికి ఓటు వేసి గెలిపించాలని ఆయన కోరారు. ఆయన వెంట కాంగ్రెస్ నాయకులు కొల్ల శ్రీకాంత్, యువత, కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు మహిళలు పాల్గొన్నారు.

గ్రామాలలో బీఆర్ఎస్ నాయకుల విస్తృత ప్రచారం

నవతెలంగాణ-జుక్కల్

మండలంలోని పలు గ్రామాలలో బీఆర్ఎస్ నాయకులు అధ్వర్యంలో గడపగడపకూ ఎన్నికల ప్రచారం జోరుగా కొనసాగుతుంది. లాడేగాంలో యువ నాయకుడు రాజశేఖర్ పటేల్, జుక్కల్‌లో రాజుపటేల్, సర్పంచ్ బొంపెలి రాములు, కేమ్రాజ్‌కల్లాలీలో సుంకరి వెంకన్న, పడంపల్లిలో మాజీ విండో చైర్మెన్ రాజుపటేల్ వారి గ్రామాలలో ఇంటింటికి తిరుగుతూ బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో చేపట్టిన సంక్షేమ పథకాలు వారి కుటుంబంలో అర్హులైన వారికి అందుతున్నాయా లేదా, ఇంకా ఎక్కడైన ఇబ్బందులు వస్తున్నాయా అని లబ్దిదారులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం పార్టీ మెనిఫెస్టోలో పొందుపర్చిన వాటిని ఓటర్లకు కరపత్రాలను పంచుతూ వివరించారు. వీవీప్యాట్‌లను ఉపయోగించే విధానం, గుర్తుముందు బటన్ నొక్కడంపైన అవగాహన కల్పించారు. జుక్కల్ ఎమ్మెల్యే అభ్యర్థి హన్మంత్ షిండే స్థానిక బిడ్డ అని, మండలంలోని డొన్గాం గ్రామ వాస్తవ్యుడని, ఎప్పుడు


ప్రచారంలో పాల్గొన్న బీఆర్ఎస్ నాయకులు

అందుబాటులో ఉండి మన కష్టసుఖాలలో పాలు పంచుకుంటారని తెలిపారు. ఎక్కడో ండే వారిని నమ్మవద్దని తెలిపారు. అదేవిధంగా మాయమాటలు చెప్పే వారిని నమ్మవద్దని, ఆలోచించి మంచి వారికి ఓటేయ్యాలని, కాంగ్రెస్‌కు ఓటేస్తే మోసపోతారని, ప్రలోభాలకు లొంగవద్దని సూచించారు. కార్యక్రమంలో ఆయాగ్రామాల గ్రామస్థాయి ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

త్రివేణి సంగమం వరకు పాదయాత్ర


పాదయాత్రలో పాల్గొన్న మహారాజ్

నవతెలంగాణ-రెంజల్

లోక కళ్యాణాన్ని పురస్కరించుకొని మల్లారం లింగేశ్వర గుట్ట నుంచి బాలయోగి పిట్ల కృష్ణ స్వామి మహారాజ్ కందకుర్తి గోదావరి త్రివేణి సంగమం వరకు పాదయాత్ర నిర్వహించారు. కార్తీక మాసం దీక్షలను విరమించిన అనంతరం ఆయన సోమవారం లింగేశ్వర గుట్ట నుంచి పాదయాత్రను ప్రారంభించారు. తాళ్ల కొత్తపేట, కుర్నాపల్లి, మంగళ్‌పహాడ్, ఎడపల్లి, ఏఆర్పి క్యాంప్, రెంజల్, సాటాపూర్, నీలా క్యాంప్, నీలా, పేపర్‌మిల్లు గ్రామాల గుండా కందకుర్తి త్రివేణి సంగమం వరకు పాదయాత్ర నిర్వహించారు.

వ్యక్తి అదృశ్యం



నవతెలంగాణ-గాంధారి

వ్యక్తి అదృశ్యమయ్యాడు. వివరాలిలా ఉన్నాయి.. మండలంలోని చిన్న పోతంగల్ గ్రామానికి చెందిన అట్కారి భూమయ్య గత 8 రోజుల క్రితం కూతురి కొడుకు ఆరోగ్యం బాగా లేకపోవడంతో హైదరాబాద్‌లో చికిత్స నిమిత్తం వెళ్లారు. చికిత్స నిమిత్తం హైదరాబాద్‌లో ఆస్పత్రిలో ఉంటున్న భూమయ్య మంగళవారం నుంచి కనిపించడం లేదు. బంధువుల ఇండ్లల్లో వెతికినా ఆచూకీ లభించలేదు. దీంతో 965237003, 9347697129 ఈ నెంబర్‌కు సమాచారం ఇవ్వాలని కోరారు.

బీఆర్ఎస్‌కు షాక్

- కాంగ్రెస్‌లో చేరిన మద్నూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ సంగమేశ్వర్

నవతెలంగాణ-మద్నూర్


కాంగ్రెస్‌లో చేరిన సంగమేశ్వర్

అధికార బీఆర్ఎస్ పార్టీకి మద్నూర్ మండలంలో భారీ షాక్ తగిలింది. మద్నూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ సంగమేశ్వర్ బీఆర్ఎస్ పార్టీ నుంచి కాంగ్రెస్ పార్టీలో చేరారు. నాలుగు రోజుల క్రితం మార్కెట్ కమిటీ చైర్మన్ పదవికి రాజీనామా చేయగా ఆదివారం రాత్రి మార్కెట్ కమిటీ చైర్మన్ సంగమేశ్వర్ బిచ్కుంద మండల కేంద్రంలోని మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ మల్లికార్జున అప్ప ఇంట్లో జహీరాబాద్ మాజీ ఎంపీ సురేష్ షెట్కర్ ఆధ్వర్యంలో జుక్కల్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తోట లక్ష్మి కాంతారావు కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. మార్కెట్ కమిటీ చైర్మన్ బీఆర్ఎస్ పార్టీకి వదలడంతో మద్నూర్ ఉమ్మడి మండలంలో ఆ పార్టీకి దెబ్బగా భావిస్తున్నారు. కాంగ్రెస్ పార్టీలోకి చేరడం పట్ల ఆ పార్టీకి సంగమేశ్వర్ ద్వారా భారీ మొత్తంలో లాభం చేకూరుతుందని వాదనలు వినిపిస్తున్నాయి. మార్కెట్ కమిటీ చైర్మన్ చేరికతో కాంగ్రెస్ పార్టీకి మరింతగా బలం చేకూరనున్నట్టు ఆ పార్టీ వర్గాలు భావిస్తున్నాయి.

కాంగ్రెస్ భారీ బైక్ ర్యాలీ



నవతెలంగాణ-గాంధారి

మండలంలోని అన్ని గ్రామాల్లో, అన్ని తండాల్లో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ర్యాలీ నిర్వహించారు. అనంతరం మండలంలోని అన్ని గ్రామాలు తండాల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు గాంధారి మండల కేంద్రంలో గ్రామంలోని ప్రధాన వీధుల గుండా, కామారెడ్డి బాన్సువాడ ప్రధాన రహదారిపై భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు తూర్పు రాజు మాట్లాడుతూ.. ఎల్లారెడ్డి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మదన్ మోహన్‌కు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని ప్రతి ఒక్కరూ చేతుగుర్తుకు ఓటు వేసి మదన్ మోహన్‌ను గెలిపించాలని కోరారు. భారీ బైక్ ర్యాలీని విజయవంతం చేసిన నాయకులకు కార్యకర్తలకు ఆయన ధన్యవాదాలు తెలిపారు.

కాంగ్రెస్ పార్టీలో చేరిన ఉప సర్పంచ్

నవతెలంగాణ-బోధన్



సాలుర మండలం హూన్సా ఉపసర్పంచ్ హనుమండ్లు సోమవారం మాజీ మంత్రి సుదర్శన్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి సుదర్శన్‌రెడ్డి ఆయనకు పార్టీ కండువా వేసి కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించారు.

రిస్తేదార్ పార్టీలను ఓడించండి

- మాజీ మంత్రి సుదర్శన్ రెడ్డి



ప్రచారంలో మాజీ మంత్రి సుదర్శన్‌రెడ్డి

నవతెలంగాణ-నవీపేట్

రిస్తేదర్ (బంధుత్వ) పార్టీలైన బిఆర్ఎస్, బిజెపిలను ఓడించాలని మాజీ మంత్రి సుదర్శన్ రెడ్డి అన్నారు. మండలంలోని నాగేపూర్, మద్దేపల్లి, ఫతేనగర్, ఎల్కే ఫారం, రాంపూర్ దర్యాపూర్‌లలో సోమవారం ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ బంధుత్వ పార్టీలైన బిఆర్ఎస్, బిజెపిలను చిత్తుచిత్తుగా ఓడించి అత్యధిక మెజార్టీతో కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని కోరారు. గెలిచిన వెంటనే ఆరు గ్యారెంటీల మేనిఫెస్టో ప్రకారం ప్రజలకు సంక్షేమ ఫలాలను అందిస్తామని అన్నారు. రాష్ట్రంలో బిఆర్ఎస్, బిజెపిలు పదేళ్ల పాలనలో అధిక ధరలు అరాచకాలు పెరిగాయని అన్నారు. రాజకీయాల కోసం ప్రజలపై అరాచకాలు చేస్తే పశ్చాతాపం తప్పదని హెచ్చరించారు. రాంపూర్ గ్రామంలో కాంగ్రెస్ ప్రచారానికి మహిళలు రాకుండా బిఆర్ఎస్ నాయకులు అడ్డుకుంటున్నారని కాంగ్రెస్ ప్రచారానికి వస్తే 200 రాకుంటే 300ల అని హాస్యం చేశారు. ఫతేనగర్, ఎల్కే ఫారం, రాంపూర్ గ్రామాలలో పెద్ద ఎత్తున యువకులు కాంగ్రెస్ పార్టీలో చేరారు. గ్రామాలలో టపాకాయలతో బ్యాండ్ బాజాలతో మహిళలు ఘనంగా స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో శరత్ రెడ్డి, బషీరుద్దీన్ బాబు ఖాన్ మనవడు, రవి, కిషన్ రావు, దొంత ప్రసన్న, సుభాష్, పోశెట్టి పాల్గొన్నారు.

ఆరు గ్యారెంటీలపై తొలిసంతకం

కాంగ్రెస్ అభ్యర్థి డాక్టర్ భూపతి రెడ్డి

నవతెలంగాణ-డిచ్‌పల్లి

కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ఆరు గ్యారెంటీలపై తొలి సంతకం పెట్టి అమలు చేస్తామని కాంగ్రెస్ పార్టీ రూరల్ అభ్యర్థి డాక్టర్ భూపతిరెడ్డి అన్నారు. రూరల్‌లో అన్ని వర్గాల ప్రజలను దృష్టిలో పెట్టుకొని వారి సంక్షేమానికి అభివృద్ధికి ప్రత్యేక దృష్టిసారిస్తానని తెలిపారు. ఇందల్ వాయి మండలంలోని ఇందల్ వాయి గ్రామంలో సోమవారం ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ భూపతి రెడ్డి మాట్లాడుతూ బాజిరెడ్డి గోవర్ధన్ ఎమ్మెల్యే ఉన్నప్పుడు గ్రామాలను అభివృద్ధి చేయకుండా కోట్ల రూపాయలు సంపాదించుకున్నారని, ఈ గ్రామంలో చూసిన డబుల్ బెడ్ రూమ్ ఇయ్యని పరిస్థితి ఉందని, దళిత బంధు పథకం బీఆర్ఎస్ బంధుగా మారిందని అన్నారు. ప్రజలు ఓటుతో తిరగబడే రోజు ముందుందని అన్నారు. చేతి గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు.



మాట్లాడుతున్న భూపతిరెడ్డి

కాంగ్రెస్ హయాంలోనే దళితులకు గుర్తింపు

- కాంగ్రెస్ అర్బన్ అభ్యర్థి షబ్బీర్‌అలీ

నవతెలంగాణ-కంఠేశ్వర్

మాదిగల ఆగ్రహం చవిచూస్తే ఏ రాజకీయ పార్టీకైన అధికారం పగటి కలే అవుతుందని, ఇందిరాగాంధీ హయాం నుంచి దళితులకు కాంగ్రెస్ పార్టీ గుర్తింపునిస్తున్నట్టు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ దళితుల అభ్యున్నతికి పనిచేస్తుందని వెల్లడించారు. నిజామాబాద్ పట్టణంలోని మున్నూరు కాపు కళ్యాణ మండపంలో మాదిగల ఆత్మీయ సమ్మేళనంలో నిజామాబాద్ అర్బన్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి మహమ్మద్ అలీ షబ్బీర్ పాల్గొని వారి మద్దతు సోమవారం కోరారు. ఈ సందర్భంగా షబ్బీర్ అలీ మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడే దళితుడని తెలిపారు. దళితుల ఓట్ల కోసం బీజేపీ బూటకమైన నాటకమాడుతుందని, దళితులకు కేసీఆర్ ప్రభుత్వం మోసం చేసిందని తెలిపారు. తెలంగాణ వస్తే దళితుని ముఖ్యమంత్రి చేస్తానని లేకపోతే తలనరుక్కుంటా అని చెప్పి మోసం చేశాడనిఅన్నారు. దళితబంధు పేరుతో దళితుల్లో కొట్లాటలు పెట్టాడని తెలిపారు. బీఆర్ఎస్ హయాంలో దళితులు అన్ని రంగాల్లో వెనుకబడి ఉన్నారని వారికి పూర్తి అన్యాయం జరిగిందన్నారు. డాక్టర్ అంబేద్కర్ అంటరాని జాతులన్నీ ఐక్యతతో ఉండాలన్నరు కలిసి పోరాటాలు చేసి ఎస్సి కులాలు విచ్ఛిన్నం కాకూడదని అన్నారు. దళిత జాతి రాజకీయ అధికారంలోకి వస్తే మనువాదులు జీర్ణించుకోలేరని అన్నారు. ఈ రోజుల్లో కూడా దళిత రాష్ట్రపతిని గుడిలో కూడా రానివ్వకుండా అవమాన పరిచిన బిజెపి ఇప్పుడు దళితులకు ఏం న్యాయం చేస్తుందని ప్రశ్నించారు. ప్రస్తుతం తెలంగాణ ఎన్నికల్లో మాదిగ ఓటు బ్యాంకును రాబట్టుకోవడం కోసం బీజేపీ పార్టీ ప్రధాని నరేంద్ర మోడీ ఎన్ని కుట్రలు చేసినా దళితులు కాంగ్రెస్ తోనే ఉంటారన్నారు.



మాట్లాడుతున్న షబ్బీర్‌అలీ

బీజేపీ హయాంలో అట్టడుగు వర్గాలపై దాడులు

- అరికట్టేందుకు 4న చలో ఢిల్లీ
- విజయవంతం చేయాలి : కేవీపీఎస్

నవతెలంగాణ-కంఠేశ్వర్

కేవీపీఎస్ ఆధ్వర్యంలో చలో ఢిల్లీ కార్యక్రమం చేపట్టినట్లు కేవీపీఎస్ జిల్లా సెక్రెటరీ కొండ గంగాధర్ తెలిపారు. ఈ మేరకు సోమవారం నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని కేవీపీఎస్ భవనంలో మల్యాల సుమన్ అధ్యక్షతన విలేకరుల సమావేశం నిర్వహించి మాట్లాడారు. కేంద్రంలో రెండవసారి అధికారంలోకి బీజేపీ ప్రభుత్వం వచ్చిన తర్వాత అట్టడుగు వర్గాలుగా ఉన్న దళితులు గిరిజనులు మహిళలు ఇతర పేదలపై జరుగుతున్న దాడులను హత్యలను అత్యాచారాలను అరికట్టాలని రాజ్యాంగ హక్కులు అమలు చేయాలని కోరుతూ రాష్ట్రపతికి అందించడానికి జరిగే సంతకాల సేకరణ జయంప్రదం చేయాలని అఖిలభారత కమిటీల పిలుపు భాగంగా కోటి సంతకాలను రాష్ట్రపతికి ఇవ్వడానికి డిసెంబర్ 4న చలో ఢిల్లీ కార్యక్రమం చేపట్టినట్టు తెలిపారు. దీనిని సామాజిక ఉద్యమకారులు ప్రగతిశీల కాముకులు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. భూమిలేని దళిత కుటుంబాలను గుర్తించి ప్రభుత్వ భూములను మూడెకరాల పంపిణీ పథకాన్ని కొనసాగించాలని, కోనేరు రంగారావు భూ కమిటీ సిఫారసులను అమలు చేయాలని డిమాండ్ చేశారు. ప్రైవేట్ రంగంలో రిజర్వేషన్లు అమలకు చట్టం తేవాలని, ప్రైవేట్ విద్యా వైద్య సంస్థలను ఫీజులు నియంత్రలకు ప్రత్యేక చట్టాలను చేయాలని కోరారు. కార్యక్రమం లో జిల్లా ఉపాధ్యక్షులు నలువల నర్సయ్య , దేవుడుగాల్ల శంకర్ తదతరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న కొండ గంగాధర్

జీవన్‌రెడ్డిని గెలిపించుకుందాం

- పలు వార్డులలో కౌన్సిలర్ల విస్తృత ప్రచారం



ప్రచారం నిర్వహిస్తున్న అయ్యప్ప శ్రీనివాస్

నవతెలంగాణ-ఆర్మూర్

బి.ఆర్.ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి ఆశన్న గారి జీవన్ రెడ్డిని గెలిపించుకుందాం అని పట్టణంలోని వివిధ వార్డుల కౌన్సిలర్లు సోమవారం విస్తృత ప్రచారం నిర్వహించారు. బిఆర్ఎస్ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను, ఎమ్మెల్యే చేస్తున్న అభివృద్ధి పనులను వారు వివరిస్తూ ఇంటింటికి ప్రచారం చేపట్టారు. మున్సిపల్ మాజీ చైర్‌పర్సన్ స్వాతి సింగ్ బబ్లు, కౌన్సిలర్లు ఈ టెడి నర్సారెడ్డి, మురళీధర్ రెడ్డి, చాలా ప్రసాద్ ,రవి గౌడ్, కాశీరాం, ఆకుల రాము ,కాందేశ్ శ్రీనివాస్ ,,అయ్యప్ప శ్రీనివాస్ తదితరులు ప్రచారాన్ని కొనసాగించారు.

ఎంసీఎంసీ అనుమతి లేకుండా ఎన్నికల ప్రచార ప్రకటనలు ప్రచురించొద్దు

- జిల్లా ఎన్నికల అధికారి రాజీవ్ గాంధీ హనుమంతు

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ

ఎన్నికల సంఘం నిబంధనల మేరకు మీడియా సర్టిఫికేషన్ అండ్ మానిటరింగ్ కమిటీ (ఎంసీఎంసీ) అనుమతి లేకుండా పోలింగ్ రోజున, అలాగే పోలింగ్ కు ఒక రోజు ముందు అనగా ఈ నెల 29 , 30 తేదీలలో ప్రింట్ మీడియాలో ఎలాంటి ఎన్నికల ప్రచార ప్రకటనలను ప్రచురించకూడదని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. వివిధ రాజకీయ పక్షాలు, అభ్యర్థులు, ఇతరులు ఎవరైనా సరే ముందస్తుగా ఎంసీఎంసీ ద్వారా అనుమతి కోసం దరఖాస్తు చేసుకుని ధ్రువీకరణ పొందాలని సూచించారు. లేనిపక్షంలో ఎన్నికల కమిషన్ రాజ్యాంగంలోని ఆర్టికల్ 324 ప్రకారం తనకున్న అధికారాలను వినియోగిస్తూ తగు చర్యలు చేపట్టేందుకు అవకాశం ఉందన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకుని ఈ నెల 28, 29 తేదీలలో ప్రింట్ మీడియాలో (ఆయా పత్రికలలో) ఎన్నికల ప్రచార ప్రకనటలు ప్రచురితం చేయదలచిన వారు తప్పనిసరిగా ఎంసీఎంసీ ద్వారా ముందస్తు అనుమతి తీసుకోవాలని జిల్లా ఎన్నికల అధికారి రాజీవ్ గాంధీ హనుమంతు సూచించారు. ఎన్నికల ప్రక్రియకు విఘాతం కలిగించే రీతిలో ఆవేశపూరితమైన, తప్పుదోవ పట్టించే, ద్వేషపూరిత ప్రకటనలకు ఎట్టి పరిస్థితుల్లోనూ అనుమతి ఇవ్వబడదని స్పష్టం చేశారు.

ముదిరాజ్‌ల మద్దతు కాంగ్రెస్‌కే

- ముదిరాజ్ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు ఇమ్మడి గోపి

నవతెలంగాణ-డిచ్‌పల్లి

తమను బీడీ డీ నుంచి బీసీ ఏలోకి మార్చుతామని మ్యానిఫెస్టోలో ప్రకటించిన కాంగ్రెస్ పార్టీకే రాష్ట్ర వ్యాప్తంగా ముదిరాజ్ కులస్తులు మద్దతు తెలుపుతున్నట్టు ముదిరాజ్ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు ఇమ్మడి గోపి తెలిపారు. ఎన్నికలకంటే ముందు ముదిరాజ్‌ల సంక్షేమానికి హామీలు ఇచ్చి.. గెలిచిన తర్వాత ముదిరాజ్ కులస్తులను ఆర్థికంగా, సామాజికంగా ఎదగకుండా బిజెపి, బిఅర్ఎస్ కుట్రపూరితంగా వ్యవహరించాయని, ఈ రెండు పార్టీలకు చెందిన అభ్యర్థులను చిత్తుచిత్తుగా ఓడిస్తామని స్పష్టంచేశారు. సోమవారం సాయంత్రం ఇందల్‌వాయి మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు.

ముదిరాజుల ప్రధాన డిమాండ్లలో బీసీ డీ నుండి ఏలోకి మార్చడం. గత 15 సంవత్సరాల క్రితం ముఖ్యమంత్రి కేసీఆర్ బీసీ డీ నుండి ఏలోకి మారుస్తామని హామీ ఇచ్చి ఆ హామీని నేటి వరకు అమలు చేయలేదన్నారు. బీఆర్ఎస్ పార్టీ ముదిరాజ్‌లకు టికెట్ కేటాయించకుండా నిర్లక్ష్యం చేసిందని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా ముదిరాజులు 50 లక్షలకు పైచిలుకు ఉన్నారని నిజామాబాద్ జిల్లాలో మూడు లక్షల పైచిలుకు జనాభా కలిగి ఉన్నామన్నారు. ఈనెల 30న జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ బిజెపి పార్టీలకు చెందిన అభ్యర్థులకు ఓటు వేయకుండా ముదిరాజులు సంఘటితమై కాంగ్రెస్ పార్టీకి చెందిన అభ్యర్థులను గెలిపించుకుం టామని తెలిపారు. కాంగ్రెస్ ఏకైక పార్టీ బీసీ డిక్లరేషన్‌లో కర్ణాటక ముఖ్యమంత్రి ద్వారా ప్రకటించిందని ముదిరాజ్ కులస్తులకు బిసి నుండి ఏలోకి మారుస్తామని హామీ ఇచ్చిందన్నారు. బీఆర్ఎస్ బిజెపి పార్టీలతో విసిగెత్తిపోయామని, గతంలో బి ఆర్ ఎస్ పార్టీ చెరువులపై సభ్యత్వం తో పాటు ఐదు ఎకరాలు భూమి ఇస్తామని వాగ్దానం చేసిందని ఆయన అన్నారు. ఇచ్చిన వాగ్దానాన్ని నెరవేర్చలేదన్నారు. ముదిరాజులతో ఓట్లు వేయించుకొని మోసానికి పాల్పడ్డ బీఆర్ఎస్, బీజేపీ పార్టీలకు చెందిన బుద్ధి చెప్పే సమయం ఆసన్నమైందని అన్నారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సంఘ సభ్యులు ఫైనాన్స్ గంగాధర్, ప్రశాంత్,గంగాధర్, ప్రవీణ్ తో పాటు తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఇమ్మడి గోపి